జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 8 మే 2026 పేజీలు : 8



## ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి 96 జయంతిని పురస్కరించుకొని ఆదివారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ జి.రాజు గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గాదె రాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ ఆర్. సునీల్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం

- మార్కెట్ యార్డుల్లో తడిసి ముద్దయిన జొన్నలు, మక్కలు
- పక్షం రోజులు దాటిన కొనుగోలు చేయని కాంగ్రెస్ సర్కారు
- కాపాడుకొనేందుకు నానా తంటాలు పడ్డ రైతులు
- సర్కారు తీరుపై మండిపడుతున్న అన్నదాతలు
- తడిసిన పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలని డిమాండ్



## నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**మే 7,సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంచింతలమానేపల్లి మండలంలోని లంబాడి హెట్టి, గుప్పుగూడెం గ్రామాల్లో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ అధికా రుల దాడులు. ఆదిలా బాద్ డిప్యూటీ కమిషనర్ ఆసిఫాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ ఆదేశాల మేరకు,ఎక్సైజ్ అధికారులకు అందిన పక్క సమాచారం మేరకు చింతల మానేపల్లి మం డలం లంబడిహెట్టి,గుప్పు గుడెం గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులతో కలిసి ఎక్సైస్ సీఐ రవి దాడులు నిర్వహించారు.(40) లీటర్ల నాటుసారాయిని, (200 కేజీల) బెల్లం,(50 కేజీల) పటిక ను,(400 లీటర్ల) బెల్లం పానకం ను ,( 1 )నాటు సారాయి ను తరలిస్తున్న బైక్ ను స్వాధీనం చేసుకొని, (4) కేసులు నమోదు చేసా మని ఎక్సైజ్ సీఐ వి.రవి తెలిపారు.అదేవిధంగా నాటుసారాయి,మత్తు పదార్థాలు,గంజాయి, వలన కలిగె దృష్ప్ర ప్రభావాలపై వాటి వల్ల జరిగిన నష్టం గురించి అధికారులతో కలిసి ప్రజలకు వివరించి, విశ్లేషించి, కులుప్తకరించి అవగాహన కల్పించిన ఎక్సైజ్ సీఐ వి. రవి. ఈదాడులలో ఆదిలాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ అక్బర్ హుస్సేన్, ఎస్సైలు ఐ.సురేష్, పి.రాజేశ్వర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## ఎస్సీ,పోస్టుమెట్రిక్, బీసీ ప్రీ మెట్రిక్, ఔట్ సోర్సింగ్, డైలీ వైజ్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలి




**మే 7, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలోఈరోజు ఎస్సి పోస్ట్ మెట్రిక్, బీసీ ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, డైలీ వైజ్ కార్మికుల 14 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

# ఐటీఐ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం




**మే 14 నుంచి జూన్ 8 వరకు ఆన్లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**

**మంచిర్యాల ఏటీసీ–ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్**

**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి):**రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలు, ప్రైవేట్ ఐటీఐలు, మైనారిటీ ఐటీఐలు మరియు ఏటీసీలలో 2026 ఆగస్టు సెషన్ ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉపాధి మరియు శిక్షణ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మంచిర్యాల ఏటీసీ–ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్‌సీవీటీ విధానంలో నిర్వహించే ఈ ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10వ తరగతి లేదా 8వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థు లు ఆయా ట్రేడులకు అనుగుణంగా ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ట్రేడ్ వారీగా అవసరమైన అర్హతలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబా టులో ఉంటాయని తెలిపారు.అభ్యర్థులు 01, ఆగస్టు,2026 నాటికి కనీసం 14 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలని, డ్రోన్ టెక్నీషియన్ ట్రేడ్‌కు 16 సంవత్సరాల వయస్సు అవసరమని వివరించారు. క్రాఫ్ట్స్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ కింద ప్రవేశాలకు గరిష్ట వయోపరిమితి లేదన్నారు.దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ లో నమోదు చేసుకొని వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని సూచించారు. దరఖాస్తు మరియు ధృవీకరణ ఫీజుగా 100 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అప్లోడ్ చేసే ధృవపత్రాలు స్పష్టంగా స్కాన్ చేసి సమర్పించాలన్నారు.మెరిట్, రిజర్వేషన్ మరియు అభ్యర్థులు ఇచ్చిన వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నమోదిత మొబైల్ నంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందజేస్తారని చెప్పారు. రాష్ట్రంలోని ఏ ఐటీఐ లేదా ఏటీసీలోనైనా ఒకే దరఖాస్తుతో ప్రవేశాలకు అవకాశం ఉంటుందని, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని సూచించారు. ఫిజికల్ దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు.ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, మెయిల్ ఐడీ తప్పనిసరిగా నమోదు చేయాలని, ఒకసారి సీటు కేటాయించిన తర్వాత మొబైల్ నంబర్ మార్చకూడదని హెచ్చరించారు. బోనాఫైడ్, స్థానికత, కులం, దివ్యాంగ తదితర ధృవపత్రాలు తెలంగాణ ప్రభుత్వం గుర్తించిన అధికారులచే జారీ అయి ఉండాలని వివరించా రు. ఆన్లైన్ దరఖాస్తులు మరియు వెబ్ ఆప్షన్ల సమర్పణ ప్రక్రియ మే 14 నుంచి జూన్ 8 వరకు కొనసాగుతుందని మంచిర్యాల ఏటీసీ–ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్ తెలిపారు.

## నిరుపేదకు జర్నలిస్టు ఆపన్న హస్తం

**అనిల్‌కు ?10 వేల సాయం**

**కన్నీళ్లు తుడిచిన సూరన్న**



**ఆసిఫాబాద్ మే 7 (ప్రజా జ్యోతి** కుము రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం మొగడ్ధగడ్ గ్రామానికి చెందిన అనిల్ కోసంకర్ తీవ్ర అనారోగ్యంతో దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడు తున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్యం చేయించే స్తోమత లేక కుటుంబ సభ్యులు కన్నీళ్లు పెడుతున్నారు. అనిల్ దీనస్థితిని సోషల్ మీడియా, వార్తల ద్వారా తెలుసుకున్న జర్నలిస్ట్ సూరన్న గురువారం హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తన వంతు సహాయంగా 10 వేల నగదును అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా సూరన్న మాట్లాడుతూ.. ఆపద లో ఉన్నవారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అనిల్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. వార్తలు రాయడమే కాకుండా కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచిన సూరన్నను గ్రామస్తులు అభినందించారు.

## వైద్యరంగం బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి మే 7 ప్రజా జ్యోతి:**ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈ నేపథ్యంలో చెన్నూర్ మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆసుపత్రుల నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, పనులు మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కలప రవాణా చేస్తున్న యువకుడి అరెస్ట్



**జన్నారం,మే7(ప్రజాజ్యోతి)** అక్రమంగా టేకు దుంగలను కారులో రవాణా చేయడమే కాకుండా ఇంటిలో అక్రమంగా నిలువ ఉంచిన కేసులో లావుడ్య హరికృష్ణ అనే వ్యక్తిని అరెస్టు చేసి లక్షెట్టిపేట న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా నిందితుడికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఇంధనపెల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలోని ఈకో సెన్సిటివ్ జోన్లో అక్రమంగా ఇసుక రవాణా చేసిన,అక్రమంగా కలప రవాణా చేసిన, వన్యప్రాణులను వేటాడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుక, కలప రవాణా చేసిన వారి సమాచారం అందించాలని,సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్.ఎస్.ఓ రవి,ఎఫ్.బి.ఓ లు రాజేశ్వర్,శ్రీనివాస్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

# గాలివాన బీభత్సం



ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షానికి రైతులు భారీగా పంటలు నష్టపోయారు. మార్కెట్ యార్డులకు తెచ్చిన మొక్కజొన్న, జొన్న పంటలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులోకి వరద నీరు చేరడంతో పంట ఉత్పత్తులు తడిశాయి. సొంత డబ్బులతో ప్లాస్టిక్ కవర్లు కొనుగోలు చేసి పంటలపై కప్పిన ఫలితం లేకుండా పోయింది. పంటను కాంటా చేసి సంచుల్లో నింపిన కొనుగోళ్ల పట్టీలు ఇవ్వకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వచ్చింది. బేల సబ్ మార్కెట్ యార్డులో జొన్న పంట తడిసింది. నేరడిగొండ పీఏసీఎస్ ఆధ్వర్యంలో మక్కలు కొనుగోలు చేస్తున్న సమయంలో వర్షం జోరుగా కురిసింది. కుప్పలపై టార్పాలిన్స్ కప్పడానికి వర్షంలోనే తడుస్తూ రైతులు పంట ఉత్పత్తులు కాపాడుకున్నారు.

జైనథ్ మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న జొన్నలు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. గన్నీ బ్యాగులు లేని కారణంగా వారం రోజుల నుంచి జొన్నలు కొనలేదు. పంట కండ్ల ముందు తడిసి ముద్దవుతుంటే రైతులు కంటతడి పెడుతున్నారు. ఇంద్రవెల్లి మార్కెట్ యార్డులోని మొక్కజొన్నను తాడిపత్రులతో కప్పి రక్షణ తీసుకున్నారు. కోతకొచ్చిన జొన్న పంటలతోపాటు గోధుమ పంటలు వర్షంతో కొంత మేర తడిసి నష్టం వాటిల్లింది. బోథ్ మండలంలో కోత దశలో ఉన్న జొన్న, నువ్వు పంటలు నేలకొరిగాయి. ధన్నూర్(బీ) ప్రాంతంలో కురిసిన వర్షంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జొన్నలు అమ్మకానికి తెచ్చి బస్టాండ్ సమీపంలో కుప్పలుగా పోసి నిల్వ ఉంచారు. గాలి దుమారానికి టార్పాలిన్ లేచిపోవడంతో కప్పడానికి అవస్థలు పడ్డారు. మరోవైపు గాలి మూలంగా చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. మామిడి కాయలు రాలిపోయాయి.

## గ్రామాల్లో పారిశుద్ధ పనులు పటిష్టంగా నిర్వహించాలి డిఎల్పిఓ లింగయ్య




**ఖానాపూర్ మే 7( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి జిలాల్పూర్ గ్రామాల్లో పారిశుద్ధ పనులు సరిగా నిర్వహించడం లేదని ప్రజా ఫిర్యాదుల విభాగంలో అందిన ఫిర్యాదుల మేరకు నిర్మల్ జిల్లా డి ఎల్ పి ఓ లింగయ్య గ్రామాలను గురువారం సందర్శించి పరిశుద్ధ పనులను పర్యవేక్షించారు మురికి కాలువల నిర్వహణ నర్సరీల పర్యవేక్షణ సరిగా ఉండాలని పంచాయతీ కార్యదర్శులతో పాటు పాలకవర్గాలకు సూచించారు ఎం పి వో రత్నాకర్ రావు తో పాటు పలువురు గ్రామ సర్పంచులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో వేగంగా సాగుతున్న డిజిటల్ జనగణన ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**





**ఆదిలాబాద్ బ్యూరో, మే 7 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో డిజిటల్ జనగణన–2027 ప్రక్రియ పక డ్బందీగా సాగుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. గురువారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి జనగణన – 20 27 విధివిధానాలు, సంబంధి త అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధి కారులకు నిర్వహించిన వీడి యో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి ఆయన జిల్లా అధికారులతో కలిసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నివేదికను వివరిస్తూ, జిల్లాలో ఇప్పటివరకు 89.34 శాతం స్వయం గణన పూర్త యిందని, మొత్తం 8,014 ప్ర క్రియలకు గాను 7,160 విజ యవంతంగా ముగిశాయని వివరించారు. జనగణన విధు ల్లో పాల్గొనే సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 44 శిక్షణా బ్యాచ్‌లు వంద శాతం లక్ష్యాన్ని చేరుకున్నాయని వివరించారు. క్షేత్రస్థాయి నిర్వా హణకు కీలకమైన 1,923 హౌస్ లిస్టింగ్ బ్లాక్ డీమార్కేషన్ ప్రక్రియను ఆన్‌లైన్ పోర్టల్ ల లో వంద శాతం పూర్తి చేసిన ట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవసరమైన కిట్ల పంపిణీ వేగంగా జరుగుతోందనీ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, డిఆర్ఓ స్రవంతి, పర్యవేక్షకురాలు నలంద ప్రియ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో దగ్ధమైన జొన్న పంట,

**-కన్నీరుమున్నీరవుతున్న రైతు**



**నేరడిగొండ మే 07 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని సావర్గం గ్రామ శివార్లలో బుధవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో ఓ పేద రైతుకు భారీ నష్టం వాటిల్లింది. గ్రామానికి చెందిన రైతు పేరమండ్ల చిన్నయ్య సాగు చేసిన జొన్న పంట చేతికి వచ్చే సమయంలో అకస్మాత్తుగా మంటలు అంటుకొని పూర్తిగా కాలి బూడిదయ్యింది. సుమారు 20 నుండి 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంట అగ్నిపాలవడంతో రైతు చిన్నయ్య లబోదిబోమంటున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కళ్యాణి మహేందర్ వెంటనే స్పందించి, నేరడిగొండ ఎమ్మార్వో మరియు ఏవో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ విజ్ఞప్తి మేరకు రెవెన్యూ మరియు వ్యవసాయ అధికారులు (ఆర్.ఐ), ఏ.ఈ.ఓ, జి.పి.ఓ) ఘటనా స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. నష్టపోయిన పంట ను అంచనా వేసి పంచనామా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్లముందే కాలిపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితుడికి 20 నుండి 30 క్వింటాళ్ల పంటకు సరిపడా నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లకంపూర్ సర్పంచ్, శ్రమకి సుజాత గంగాధర్ గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ చైర్మన్ గా సబ్లె కిషోర్ కొనసాగింపు



**నేరడిగొండ, మే 07 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) చైర్మన్ పదవి కాలాన్ని ప్రభుత్వం మరికొంత కాలం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో, పాత చైర్మన్ సబ్లె కిషోర్ తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో పిఎసిఎస్ బృందం చైర్మన్ సబ్లె కిషోర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సంఘం అభివృద్ధికి మరింత కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో గౌలి స్వామి, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, జాదవ్ గణేష్, నానక్ సింగ్, డాక్టర్ సయ్యద్ జహీర్, గంగయ్య, రాజేందర్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ఐక్య సాధన సమితి అధ్యక్షునిగా రాజేష్ గౌడ్



**ఖానాపూర్ మే 7 (ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ రాష్ట్ర కార్యనిర్వాహకాధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి నిర్మల్ జిల్లాకు చెందిన పొన్నం నారాయణ గౌడ్ లు గౌడ సంఘానికి సేవలందించిన హైదరాబాద్ జిల్లా అధ్యక్షునిగా బబ్బురి రాజేష్ గౌడ్ నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు జంట నగరాల్లో గౌడ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు

## మహిళల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

**కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమి టీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**





**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడు తున్నాయని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చై ర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో ఎమ్మెల్యే పాయల శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహి ళల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం చేయూత నంది స్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్, కౌన్సి లర్లు జీవన్, రాకేష్, విజయ్, మహెబూబ్, మునవ్వర్ సు ల్తానా తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ వార్డ్ ఇంద్రనగర్లో ఉచిత కంటి చికిత్స పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 7( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీ లోని ఐదవ వార్డులో మేసు పోసాని మేసు సతీష్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు ఖానా పూర్ లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కేంద్రాన్ని పరిశీలించి నిర్వహణ తలపెట్టిన కౌన్సిల ర్ను అభినందించారు ముధోల్ కు చెందిన బోస్లే నేత్ర పరీక్ష కేంద్రం కంటి వైద్యుల ఆధ్వర్యంలో చికిత్సలు నిర్వహించారు పలువురికి వైద్య పరీక్షలు చేసి ఆపరేషన్ కు అవసరమైన వ్యక్తుల్ని సైతం మొద్దోళ్ళు ఆసుపత్రిలో ఉచిత కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యంతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలు ఇంద్రనగర్ వీధి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జాబ్ మేళా ద్వారా 123 మం దికి ఉద్యోగ అవకాశాలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)** జిల్లా యువతకు ఉపాధి క ల్పించడమే ధ్యేయంగా నిర్వ హించిన 'జాబ్ మేళా – 2026' విజయవంతమైందని జిల్లా క లెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటన లో పేర్కొన్నారు. జిల్లా క్రీడలు, యువజన సేవల శాఖ ఆధ్వ ర్యంలో, టాస్క్, డీట్ సంస్థల సహకారంతో బుధ వారం (మే 6) నిర్వహించిన భారీ ఉపాధి మేళాను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేళా కు అభ్యర్థుల నుండి అనూ హ్య స్పందన లభించిందని, మొత్తం 1,203 మంది నిరుద్యోగ యువతీ యువకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని వివరించారు. వీరిలో 949 మంది అభ్యర్థులు నేరు గా ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వివిధ రంగాలకు చెంది న 35 ప్రముఖ కంపెనీల ప్రతి నిధులు అభ్యర్థుల ప్రతిభను పరిశీలించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారని వెల్లడించారు. ముఖ్యంగా ఈ మేళా ద్వారా 123 మంది అభ్యర్థులు తమ నైపుణ్యంతో తక్షణ నియామ క పత్రాలను అందుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.మరో 308 మంది అభ్యర్థులను త దుపరి దశల కోసం కంపెనీలు షార్ట్ లిస్ట్ చేశాయని, నిరుద్యో గ యువత ఇలాంటి అవకాశా లను అందిపుచ్చుకుని వృత్తి పరంగా స్థిరపడాలని, ఎంపికై న వారందరికీ ఆయన అభి నందనలు తెలియజేశారు.

# మహిళలకు అండగా ప్రజా ప్రభుత్వం

**మండలంలో207 కల్యాణలక్ష్మి , షాది ముబారక్ చెక్కులు పంపిణి**

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్**





**ఖానాపూర్ మే 7( ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ అన్నారు గురువారం నిర్మల్ జిల్లాదఖానాపూర్ మండ లం లోని రెండు వందల ఏడు మంది ఆడపడుచులకు చెందిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల తాసిల్దార్ సుజాత రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కౌన్సిలర్లు రాజుర సత్యం నిర్మల రమేష్ గొర్రె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద వారి ఇంట్లో పెద్దన్నాల అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు. రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా, ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం అన్నారు , మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంక్ లు ఆర్టీసీ బస్సులు, వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నాం అన్నారు.నూతన పీఏసీఎస్ చైర్మెన్ డైరెక్టర్లకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు ఎమ్మెల్యే శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

# నేడు (మే 08 )ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం తలసేమియా దినోత్సవం

**ఆపన్న హస్తం కోసం ఎదురు చూసే తరణంలో నేనున్నాను అంటూ ముందు కొచ్చిబ్రతుకు భరోసాను నిస్తుంది**

**ఆపదలో ఆదుకుంటుంది నేడు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా ప్రతేక కథనం**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)** ఆపత్కాలంలో అత్యవసర స మయంలో ముందుకొచ్చి చే యూత నిస్తుంది రెడ్ క్రాస్ సొ సైటీ. అతివృష్టి సంబవించిన ప్పుడు, అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలా బారిన పడిన వారికీ రక్తం అందించడం, ముఖ్యంగా ఏజన్సీ జిల్లా అయినా ఆదివాసీ జిల్లా లో ప్రమాదాలు బారిన పడినవారికి శస్త్ర చికిత్సలకు, గర్భిణీ స్థిలకు అరుదైన రక్తం గ్రూప్లో అందు బాటులో లేనప్పుడు, తలసే మియా బాద్యులు ముఖ్యంగా చిన్నారులు ప్రతి మూడు నెలలకొక సారి రక్త మార్పిడి చేసే చిన్నారులు షాప్ కెళ్ళి చాకోలెట్లు కొనుక్కొనే స్థితిలో బ్లడ్ బ్యాంకులా చుట్టూ. వారి తల్లీ దండ్రులు తీరగడం చాలా బాధాకరం. అనాధ శవా లకు అంతిమ క్రియలు, రక్త దాన శిబిరాలు, వేసవిలో చలి వేంద్రాలు. కరోనా సమయంలో పాదాచార్యులకు ఆహారం పంపిణి. పర్యావర్ణం కాపాడేందుకు మొక్కలు నాటడం, ఓటు హక్కు పై అహగాహనా, దారిద్ర్య రేఖకు దగ్గరగా ఉన్న వారికీ వృత్తి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడంతో పాటు అనేకసేవ కార్యక్రమలు చేప డుతూ సమాజ సేవలో పాలు పంచుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ లో యువత, యువజన సంఘాలు, స్వచ్ఛంద స్వంస్థలు, ముం దుకొచ్చినప్పుడే సమా సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరుతున్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థకులు జూన్ హాండి దునాట్ జన్మదిన సందర్బంగా మే 8 రెడ్ క్రాస్ దినోత్సవం జరుపుకుంటారు. రెడ్ క్రాస్ సొసైటీ కి రాష్ట్ర అ ధ్యక్షులుగా రాష్ట్ర గవర్నర్ జిల్లాలో కలెక్టర్ వ్యవ హారి స్తా రు. సభ్యులు జివితకాల స భ్యులుగా కలెక్టర్ చే మేనేజిం గ్ కమిటీ ఎన్నుకోబడి స్వంతంగా సేవాలందిస్తారు.

**రక్తదానంలో అందరికి ఆదర్శం బాల శంకర్ కృష్ణ**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మోచి గల్లికి చెందిన బాల శంకర్




కృష్ణ సినీ నటుడు చిరంజీ విని ఆదర్శం తీసుకోని 1996 లో సేవ సమితి ద్వారా రక్తధా నం మొదలైన ప్రస్థావనం రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ గా. యువజన సంఘాల జిల్లా అధ్యక్షులుగా 29 సంవత్సరాలనుండి ఎన్నో సామాజిక కార్య క్రమాలకు పెద్ద పిటావేస్తూ ఆపత్కాలంలో ప్రమాదలా బారిన, శస్థ్ర చికిత్సలకు, గర్భిణీ లకు సకాలంలో స్పందించి రక్త దానం చెయ్యడం, అనాధశ వాలకు అంతిమ క్రియలు, రక్త దాన శిబిరాలు, కరోనా లాంటి విపత్తులో పాదచారులకు ఆహారం అందించడం, పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్బంగా రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు తో పాటు సమాజ సేవలో అందరి మన్ననలు అందుకొని 85 పై చీలుకు రక్తదానం చేసినందు కు కృష్ణ సేవలు గుర్తించి రాష్ట్ర రాజ్ భవన్ లో రాష్ట్ర గవ ర్నర్ చేతుల మీదిగా రాష్ట్ర ఉత్తమ రక్తదాన పురస్కారం అందుకున్న సంగతి తెల్సిందే. గత సంవత్సరం జూన్ 14 న ప్రపంచ రక్త దాతల దినోత్స వం సందర్బంగా రిమ్స్ ఆడిటో రియంలో బాల శంకర్ కృష్ణ జిల్లా కలెక్టర్ చేతుల మీదిగా 89 వ సారి రక్తదానం చేసి ప్రశంశా పత్రం అందుకున్నారు. బాలశంకర్ కృష్ణ 100 సార్లు రక్తదానం చేసి జిల్లా ప్రజల మ న్ననలు అందుకోవాలని కోరుదాం.

## డబుల్ బెడ్రూం కాలనీవాసులకు నీటి సౌకర్యం కలుగజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్



ఖానాపూర్ మే 7( ప్రజా జ్యోతి )ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని డబుల్ బెడ్రూం కాలనీవాసులకు తవ ఇళ్లలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ పైప్‌లైన్ డ్యామేజ్ అవ్వడంతో నీటి సరఫరా నిలిచిపోయింది ఈమెరకు ఖానాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోయాబ్ హుస్సేన్ను స్థానిక ప్రజల దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించి మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయించి నీటి వసతులు గురువారం కల్పించారు ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సమస్యను త్వరితగతిన పరిష్క రించినందుకు వైస్ చైర్మన్ సంబంధిత అధికారులకు డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పాలనతో గ్రామాల సమగ్రా భివృద్ధి

**బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**మావల , మే 7, (ప్రజా జ్యోతి)** ప్రజా పాలనతోనే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవు తుందని ఆదిలాబాద్ మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మావల మండల కేంద్రంలోని రైతు వే దికలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమా వేశానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం చేప డుతు న్న ప్రజా పాలన కార్యక్ర మాల ను ప్రజలకు చేరువ చేయడం లో అధికారులు, ప్రజా ప్రతిని ధులు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. గ్రా మాల అభివృద్ధికి ప్రజల భాగ స్వామ్యం ఎంతో ముఖ్య మ ని, ప్రతి గ్రామ సమస్యను గుర్తించి ప్రణాళికాబద్ధంగా పరి ష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు, మహిళలు, యువతకు ఉపయోగ పడే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డ్రోన్ అండ్ పీఎం కుసుమఅభివృద్ధి పనుల్లో పారదర్శకతతో పా టు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్య మని తెలిపారు. మండల అభివృద్ధికి ప్రతి శాఖ సమన్వ యంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎడ్ శ్రీధర్, మావల సర్పంచ్ ధర్మ పురి చంద్రశేఖర్, బట్టి సవర్గా మ్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ జనార్దన్ రెడ్డి, కొరమండల్ రామ్మోహ న్,ఏజీల్ విశ్వమిత్ర రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు

భూసారాన్ని కాపాడుకుందాం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)** వ్యవసాయంలో పంట కోతల అనంతరం మిగిలిపోయే పంట అవశేషాలను తగుల బెట్ట కుండా శాస్త్రీయ పద్ధతుల్లో వి నియోగించి భూసారాన్ని కా పాడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా రైతులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు భూమి ఆరోగ్యాన్ని సంరక్షించ డం ప్రతి రైతు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడమే కాకుండా భూమి సారవంతత కూడా క్రమంగా తగ్గిపోతుందని తెలిపారు. మంటలు అదుపుతప్పి సమీ పంలోని పంటలు, ఆస్తులు, విద్యుత్ లైన్లకు నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా చెత్తను కాల్చడం వల్ల కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయా క్సైడ్ వంటి హానికర వాయు వులు విడుదలై వాయు కాలు ష్యం పెరుగుతుందని చెప్పారు. ఈ పొగ ప్రభావంతో ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, పశువులు శ్వాస కోశ సంబంధిత వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. పంట అవశేషాల ను కాల్చడం వల్ల భూమిలోని సేంద్రీయ కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి కీలక పోషకాలు నశిస్తాయని తెలిపారు. భూమిలో మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోవడంతో నేల చవిటిగా మారి పంట ది గుబడి తగ్గే పరిస్థితి ఏర్పడు తుందని తెలిపారు.భూసారం తగ్గిపోవ డంతో రైతులు రసాయన ఎరువులపై అధికంగా ఆధారపడాల్సి వస్తుందని ఫలితంగా సాగు ఖర్చులు పెరిగే ప్రమాదం ఉందన్నారు. రైతులు పంట అవశేషాలను తగులబెట్ట కుండా ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. రోటవేటర్ సహాయంతో పంట అవశేషాలను భూమిలో కలియదున్నడం ద్వారా అవి సేంద్రీయ ఎరువుగా మారి భూమికి మేలు చేస్తాయని తెలిపారు. అలాగే పంట వ్యర్థాలతో కంపోస్ట్, వ ర్మీ కంపోస్ట్ తయారు చేసి తిరిగి పొలాల్లో వినియోగించు కో వాలని సూచించారు. వరి గడ్డి వంటి అవశేషాలను పశుగ్రా సంగా ఉపయోగించు కోవచ్చని పేర్కొన్నారు. మల్చింగ్ పద్ధతిలో పంట అవశేషాలను విని యోగించడం ద్వారా భూమిలో తేమ నిల్వ ఉండి నీటి వినియోగం కూడా తగ్గుతుందని చెప్పారు. పర్యావరణాన్ని కాపాడండి -- రైతు భవిష్యత్తు ను రక్షించండి" అనే లక్ష్యంతో రైతులు స్వచ్ఛందంగా ముం దుకు రావాలని కలెక్టర్ పిలు పునిచ్చారు. శాస్త్రీయ వ్యవ సాయ పద్ధతులను పాటించి అధిక దిగుబడులు, లాభాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తెల్ల జొన్న కొనుగోలు ప్రతిపా దనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గం ఆమోదం

ప్రత్యేక కృతజ్ఞతలు డిసిసి అధ్యక్షుడు డా. నరేష్ జాధవ్



**ఆదిలాబాద్ బ్యూరో, మే 7 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా రైతుల సం క్షేమం, ఆరోగ్యకరమైన ఆహార విధానాల ప్రోత్సాహం లక్ష్యంగా అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. నరేష్ జాధవ్ రాష్ట్ర ప్రభుత్వానికి స మర్పించిన తెల్ల జొన్నల కొను గోలు ప్రతిపాదనకు తెలంగా ణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి తో పాటు మంత్రివర్గం ఆమోదముద్ర వేసినట్లు డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్ తెలి పారు. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూ లంగా స్పందించి ఆమోదం తెలిపినందుకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తు న్నట్లు డా.నరేష్ జాధవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా రైతులు ఎన్నో సంవత్సరాలుగా అధిక నాణ్యత కలిగిన జొన్న,తెల్ల జొన్న పంటను సాగు చేస్తు న్నారని, అయితే సరైన మా ర్కెట్ సదుపాయం లేక రైతు లు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. రై తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున ప్రత్యేక ప్రతిపాదనను సమర్పించామని చెప్పారు.ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ఆమోదించి జొన్న,తెల్ల జొన్న కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వానికి సంవత్స రానికి 1000 కోట్లు ఆర్థిక భా రం పడుతున్న రైతులను ఆ దుకోవాలని ముందుకు రావ డం రైతాంగానికి ఎంతో ఊర టనిచ్చే నిర్ణయమని ఆయన అన్నారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) లభించడం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నారు.అలాగే కొనుగోలు చేసిన తెల్ల జొన్నను పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్ ) ద్వారా రేషన్ దుకాణాలలో పంపిణీ చేయడం వల్ల సాధారణ ప్రజలకు, ముఖ్యంగా చిన్నారులకు ఎంతో మేలు జరుగుతుంద ని తెలిపారు. తెల్ల జొన్నల్లో అధిక పోషక విలువలు, ప్రోటీన్లు, ఖనిజాలు ఉండటం వల్ల పిల్లల్లో పోషకాహార లోపం తగ్గే అ వ కాశం ఉందని, ఆరోగ్యకర మైన ఆహార అలవాట్లు పెంపొందుతాయని చెప్పారు.ప్రస్తుతం అనేక మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని డా. నరేష్ జాధవ్ అభిప్రాయపడ్డారు. అదేవిధం గా స్థానికంగా పండే సంప్రదాయ ధాన్యాలకు ప్రో త్సాహం లభించ డం ద్వారా రైతులకు లాభం చేకూరడమే కాకుండా ప్రజల్లో ఆరోగ్య చైత న్యం కూడా పెరుగుతుందని పే ర్కొన్నారు.రైతు సంక్షేమం కో సం ఎల్లప్పుడూ కట్టుబడి పని చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకి ,జిల్లా ఇంచార్జ్ మంత్రి కృష్ణారావుకి అదిలాబాద్ జిల్లా రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డా. నరేష్ జాధవ్ తెలిపారు.ఈ నిర్ణయం అదిలాబాద్ జిల్లా రైతాంగ చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ఆధునిక సాగు తోనే రైతుకు మేలు





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**బోథ్, మే 7, (ప్రజా జ్యోతి)** సాంప్రదాయ పద్ధతులకు స్వ స్తి చెప్పి, మారుతున్న కాలానికి అనుగుణంగా వినూత్న వ్య వసాయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతను రైతులు అంది పుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వా రోత్సవాల సందర్భంగా గురువారం బోథ్ మండల కేంద్రం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ప్రభుత్వం రైతులకు విద్యుత్ శాఖ అందిస్తున్న సేవలకు సంబంధించిన వివరాలను వీడియో ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక సాగుతోనే రైతుకు మేలు జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న రాయి తీలు, యంత్రీకరణ, ప్రత్యా మ్నాయ పంటల సాగుపై అ వగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యవసాయంలో ఎదురవుతున్న కూలీల కొరతను అధిగమించడానికి యంత్రీ కరణే సరైన మార్గమని తెలిపారు. ముఖ్యంగా డ్రోన్ టెక్నాల జీ ద్వారా పురుగుమందుల పిచికారీ చేయడం వల్ల పెట్టు బడి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని వివరించారు. నిరుద్యోగ యువత గ్రూపులుగా ఏర్పడి 'పీఎంఈజీపీ' పథ కం కింద 35 నుండి 40 శాతం ప్రభుత్వ రాయితీతో డ్రోన్లను కొనుగోలు చేసి ఉపాధి పొంద వచ్చని, తద్వారా గ్రామాల్లో రై తులకు తక్కువ ధరకే సేవలు అందుబాటులోకి వస్తాయని సూచించారు. నేల ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక దృష్టి సారిం చాలని, విచ్చలవిడిగా రసా యన ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బ తింటుం దని వివరించారు. శాస్త్రవేత్త ల సూచనల మేరకు మట్టి న మూనా పరీక్షలు చేయించుకుని, సాయిల్ హెల్త్ కార్డుల ఆ ధారంగా మాత్రమే ఎరువులు వాడాలని కోరారు. అలాగే, నిషేధిత 'గ్లైఫోసెట్' వంటి మందులను వాడకూడదని హెచ్చరించారు. ప్రకృతి వ్యవసా యం వైపు మొగ్గు చూపాలని, పశువుల పేడ, గోమూత్రం వంటి సహజ వనరులతో సాగు చేయడం వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. పంట మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల ప్రా ముఖ్యతను వివరిస్తూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవ డానికి కేవలం ఒక్క పంటపైనే ఆధారపడకుండా విభిన్న పం టలు పండించాలని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దే తీసుకో వాలని, రశీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని రైతుల కు విజ్ఞప్తి చేశారు. జొన్న కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెం చేందుకు చర్యలు తీసుకుంటా మని, గిరిజన సహకార సంస్థ, ఎఫ్.పీ.ఓల ద్వారా కొనుగోళ్లు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నానో డిఏ పి వాడకం ద్వారా దిగుబడి పొందుతున్న రైతులను ప్రోత్స హించేందుకు ఈ సందర్భంగా కలెక్టర్ శాలువాతో సన్మానిం చారు. అంతకుముందు రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయ శాఖ స్టాల్ లను, పిఎం సూర్య గర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం సోలా ర్ విద్యుత్ స్టాల్ ను పరిశీలించి, రైతులకు విస్తృత అవగా హన కల్పించాలని ఆదేశించారు. ఆ తదుపరి రైతు వేదిక సమీపంలోని చేనులో డ్రోన్ ద్వారా పిచికారి చేసే పద్ధతిని స్వయంగా రైతులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి, చీఫ్ ఇంజనీర్ చౌహాన్, ఆత్మ చైర్మ న్ రాజు యాదవ్, సర్పంచ్ అన్నపూర్ణ, ఉప సర్పంచ్ విజ యలక్ష్మి, శాస్త్రవేత్త ప్రవీణ్, ఏవో శివకుమార్, ఎంపీడీవో రమేష్, ఏంఆర్ఓ సుభాష్ చందర్, రైతులు, వ్యవసాయ, విద్యుత్, ఇతర శాఖల అధి కారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ లక్ష్మి ఆర్థిక సహాయం పంపిణీలో చేతివాటం సహించం

**ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ అనూష సతీష్**



**ఆదిలాబాద్ టౌన్, మే 7, (ప్రజా జ్యోతి)** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సహాయం ఇప్పిస్తామని అంటూ చేతివాటం ప్రదర్శించ డం గాని మామూలు అడిగితే గాని చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకి చేరెందుకు కృషి చేస్తుందని, ఎవరికి డ బ్బులు ఇవ్వకూడదని అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్ పేర్కొ న్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకంలో ఎవరికి కూడా రూపాయి ఇవ్వకుండా అర్హులు లబ్ధి పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ ఉందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ అర్బన్ కు చెందిన లబ్ధిదారులకు ఎ మ్మెల్యే పాయల్ శంకర్, అది లాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ మాట్లా డుతూ పేద ఆడ బిడ్డ పిల్లల పెళ్ళిళ్ళు భారం కావద్దని ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందన్నారు. పథకాల లబ్ధి కోసం ఎవరికి కూడా ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా కళ్యాణ్ లక్ష్మీ , షాదీ ముబారక్ల కొర కు డబ్బులు అడుగుతే వెంట నే పోలీస్ స్టేషన్లో కానీ మాకు కానీ అధికారులకు కానీ ఫిర్యాదు చేయాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెడుతున్న అన్ని పథకాలను ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్, కౌన్సిలర్లు జీవన్, రాకేష్, విజయ్, మహెబూబ్, మునవ్వర్ సుల్తానా తదితరులు పాల్గొ న్నారు.

## పెద్దల ఆశీస్సులు తీసుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో,మే 7, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ కమిటీ నూతన చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి మర్యా దపూర్వకంగా పలువురు రాజ కీయ ప్రముఖులను వారిని వాసాల్లో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయాం బా పూరావు, మాజీ టీ పీసీసీ ప్ర ధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డిలను కలిసి శాలువాలతో సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు కూడా బో రంచు శ్రీకాంత్ రెడ్డిని శాలు వాతో సన్మానించి, మార్కెట్ కమిటీ చైర్మన్గా విజయవం తంగా పనిచేయాలని ఆకాం క్షించారు. రైతుల అభివృద్ధి, మార్కెట్ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు వురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు కూడా ఆధైర్య పడొద్దు అండగా ఉంటాము

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ప్ర మాదవశత్తు కాలిపోయిన పంట పొలాలను పరిశీలించి న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**ఇచ్చోడ రూరల్, మే 7, (ప్రజా జ్యోతి)** రైతులు ఎవరు కూడా ఐధైర్య పడోద్దు. ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పం టలు పూర్తిగా కాలిపోయి ఏ మి దిక్కులేని వారమయ్యా ము అన్న ఆందోళన వద్దు తా ను అండగా ఉంటాను. అధి కారులు సమగ్ర సర్వేచేయం డి బోథ్ నియోజకవర్గం లో కాలిన మొత్తం పంటను నష్ట పరిహారం అదేవిధంగా ఉన్నత అధి కారుల దృష్టికీ తీసుకెళ్లి అందరికి నష్టం పరిహారం అం దేవిధంగా చేస్తాను అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భాది తులకు భరోసా కల్పించారు. గురు వారం ఇచ్చోడ మండ లంలోనీ దుబార్ పేట్ గ్రామంలో అధికారులతో కలిసి పర్య టించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఇటీవల మధ్యాహ్నం ప్రమాదవశత్తు షర్ట్ సర్క్యూట్తో కాత్లే రమేష్ కీ చెందిన 6 ఎకరాల మొక్కజొన్న, జొన్న పంట కాలి పోవడం చాలా బా ధాకరం అని అన్నారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడవ ద్దు అందరికి అండగా ఉంటా ము అని అన్నారు. ప్రభుత్వం కూడా స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు. వేసవి కాలంలో గ్రామంలో ఉన్న నీటి ఇద్దడినీ దృష్టిలో లో ఉంచుకొ ని గ్రామానికి నూతన బోరు మంజూరు చేసి భూమి పూజా చేశారు. ఈ కార్యక్రమం మండల నాయకులు, కార్యాకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ పరిధిలో ఉన్న గ్రామా ల్లో అభివృద్ధి పనులకు అను మతులు ఇప్పించండి

మాజీ ఎంపీ సోయం బాపూరావు ని కోరిన ఆదివాసులు



**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)** అటవీ ప్రాంతంలో ఉన్న అనేక గ్రామాలలో పలు అభివృద్ధి ప నులు మంజూరైన ప్పటికీ అనుమతులు లేని కారణంగా వాటి పురోగతి నిలిచి పోయిందని తక్షణమే వాటికి అనుమ తులు ఇప్పించి అభివృద్ధి ప నులను ప్రారంభించాలని ఆదివాసి గిరిజనులు విజ్ఞప్తి చేశా రు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ సోయం బాపూరావు నివాసం లో పలువురు ఆదివాసి గిరిజ నులు సోయం బాపూరావుకు ఒక వినతి పత్రం సమర్పించి విన్నవించారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజవర్గంలోని సిరికొండ, నేరడిగొండ సోనాల మండలాలలోని ఆయా గ్రా మాల్లో త్రి పేస్ కరెంట్, రోడ్లు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవ డంతో తమ గ్రామాలు అభివృ ద్ధికి నోచుకోవడం లేదని మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్లే రాజ్ గోం డ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షు లు సోయం బాపూరావుకి వినతి పత్రం అందించారు. దింతో తక్షణమే మంత్రి కి వారి లెట్టర్ ప్యాడ్ మీద సమస్యలను వివరించి పంపించారు. దింతో ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణరావు సానుకూలంగా స్పందించి సమస్యలను పరి ష్కరిస్తామని హామీ ఇచ్చార న్నారు.

## భూ భారతి' ద్వారా గిరిజన రైతు భూమి సమస్య పరిష్కా రం

కలెక్టర్ రాజర్షి షా చొరవ



**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాదు జిల్లా కలెక్టర్ రా జర్షి షా క్షేత్రస్థాయిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరి ష్కారానికి ప్రత్యేక చొరవ చూపు తున్నారు. ఇందులో భా గంగా, భీంపూర్ మండలం గొల్లఘాట్ గ్రామానికి చెందిన ఆదివాసీ రైతు మడావి గంగా రాం గత కొంతకాలంగా ఎదు ర్కొంటున్న భూ సమస్యకు ఎ ట్టకేలకు పరిష్కారం లభించిం ది. సర్వే నంబర్ 74/1/3 లో గల 9.00 ఎకరాల సాగు భూ మి గతంలో 'నిషేధిత జాబి తా' (ఇనాంభూమి)లో ఉండ టంతో పట్టా పొందడానికి వీలు లేకుండా పోయింది. రైతు గంగారాం సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి 'భూ భార తి' చట్టం ద్వారా సమస్యను పరిష్కరించాలని భీంపూర్ త హసీల్దార్ బానోత్ రమేష్ ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థా యి విచారణ పూర్తి చేసి, ని బంధనల ప్రకారం ఆభూమిని రైతు పేరిట నమోదు చేసి ప ట్టాదారు పాస్ పుస్తకాన్ని అందజేశారు. దశాబ్దాల కల సాకారమవడంతో రైతు గంగారాం ఆనందం వ్యక్తం చేస్తూ, తనకు అండగా నిలిచిన జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి ఆయనకు, రెవెన్యూ యంత్రాంగానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరదల సమయంలో అన్ని శాఖల సమన్వయం అవసరం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 7 ,(ప్రజాజ్యోతి ).**రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల నివారణ, విపత్తు నిర్వహణ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలో వర్షాకాలానికి ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు, వరదల సమయంలో తక్షణ స్పందన, ప్రజల రక్షణ, సహాయక చర్యలు, అత్యవసర సేవల సమన్వయంపై విస్తృతంగా సమీక్షించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న గ్రామాలు, చెరువులు, వాగులు, కాలువలు, రహదారుల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతలో భాగంగా నిర్మల్ జిల్లాలో జిల్లా స్థాయి ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా వరదల సమయంలో తీసుకోవాల్సిన అత్యవసర చర్యలను ప్రాయోగికంగా అమలు చేసి శాఖల మధ్య సమన్వయాన్ని పరీక్షించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్ పరిపాలన, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో



పాటు ఇతర అత్యవసర సేవల విభాగాలు పాల్గొంటాయని తెలిపారు. ప్రజల తరలింపు ప్రక్రియ, సహాయక శిబిరాల ఏర్పాటు, రక్షణ చర్యలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానాలను సమగ్రంగా పరిశీలించనున్నట్లు వెల్లడించారు.అలాగే విపత్తుల సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన యంత్రాంగం, సిబ్బంది, పరికరాలను సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు అందించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్ డి ఓ రత్న కళ్యాణి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాల విక్రయం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

### 150 ప్యాకెట్ల నకిలీ పత్తి విత్త నాలు స్వాధీనం పోలీస్ టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో వెలుగులోకి ఘటన

### అమాయక రైతులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవు

### వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్




**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)** నకిలీ పత్తి విత్తనాలు విక్రయి స్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి 150 ప్యాకెట్లు నకిలీ పత్తి వి త్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆదిలా బాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్ తెలిపారు. అడావు రవికాం త్(32), తం డ్రి గంగాధర్, వ్య వసాయం వృత్తి, ఇచ్చోడ మండలం ము క్రా (బి) గ్రామ నివాసి, రజత్ పటేల్, గుజరాత్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి ఆదిలాబాద్ పట్టణంలోని ఎన్ టీఆర్ చౌరస్తా వద్ద అనుమ తులు లేకుండా అక్రమంగా నకిలీ పత్తి విత్తనాలు విక్రయి స్తున్న వ్యక్తిని టాస్క్ ఫోర్స్ బృందం పట్టుకొని కేసు నమో దు చేసినట్లు వన్ టౌన్ ఇన్స్పె క్టర్ బి సునీల్ కుమార్ పత్రిక సమావేశంలో వెల్లడించారు. మండల వ్యవసాయ అధికారి కాటిపెల్లి నాగేష్ రెడ్డి ఫిర్యాదు మేరకు 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. గురువారం ఉదయం 11:30 గంటల సమయంలో వ్యవ సాయ, రెవెన్యూ, పోలీస్ శా ఖల సంయుక్త తనిఖీల్లో ఇచ్చోడ మండలం ముక్రా (బి) గ్రామానికి చెందిన నిందితుడు అడావు రవికాంత్ తన ఎర్టిగా కారులో "మౌళి 5+" పేరుతో ఉన్న 150 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లను అక్రమంగా తర లిస్తున్నట్లు గుర్తించారు.ప్రతి ప్యాకెట్‌లో 450 గ్రాముల విత్తనాలు ఉండగా, వాటికి సంబంధించిన బిల్లులు, ఇన్వా యిసులు లేదా విక్రయ అనుమతులు లేవని అధికారులు గుర్తించారు. విచారణలో గురాత్ రాష్ట్రానికి చెందిన రజత్ పటేల్ అనే వ్యక్తి వద్ద నుంచి విత్తనాలను కొనుగోలు చేసి రైతులకు విక్రయించేందుకు ఆదిలాబాద్‌కు తీసుకొచ్చి నట్లు నిందితుడు తెలిపాడు.నకిలీ పత్తి విత్తనాలను విక్ర యిస్తూ అమాయక రైతులను మోసం చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి ద ర్యాప్తు చేపట్టారు. ఈ సంద ర్భంగా వన్ టౌన్ సీఐ మా ట్లాడితూ రైతులు అనుమతులు లేని వ్యక్తుల వద్ద నుండి విత్తనాలు కొనుగోలు చేయవ ద్దని, తప్పనిసరిగా బిల్, ధృవీ కరణ ఉన్న విత్తనాలనే కొను గోలు చేయాలని సూచించారు. నకిలీ విత్తనాల విక్రయా లపై సమాచారం ఉంటే వెం టనే వ్యవసాయ శాఖ లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు తెలి యజేయాలని కోరారు. ఈ పత్రిక సమావేశంలో వన్ టౌన్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ పత్రాల ముఠా గుట్టు రట్టు

**నకిలీ జనన ధృవీకరణ పత్రాలు, ఓటర్ కార్డులు, ఆధార్ కార్డుల మార్పిడి చేస్తున్న ఐదుగురు అరెస్ట్**

**మావల పోలీసుల ఆధ్వర్యంలో కేసు ఛేదనఆరుగురు పై కేసు, ఒకరు పరారి**

**280కు పైగా డిజిటల్ పత్రాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)** నకిలీ పత్రాల ముఠా గుట్టును రట్టు చేశారు మావల పోలీ సులు. నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలు ఓటర్ కార్డులు ఆధార్ కార్డుల మార్పిడి చేస్తున్న ఐదుగురుని అరెస్టు చేసి వారి నుండి 2008 పైగా డిజిటల్ పత్రాలు మొబైల్ ఫో న్లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం స్థానిక మావల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ పాల్గొని నేరస్థుల వివరాలను తెలియజేశారు. ఆదిలాబాద్ పట్టణం లోని దస్నాపూర్ రోడ్డులో యూని యన్ బ్యాంక్ సమీపంలో నకిలీ జనన ధృవీకరణ ప త్రాలు జారీ చేస్తున్నారనే స మాచారంపై మావల పోలీసు లు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టారని, మున్సిపల్ కౌన్సిల్ కమిషనర్ ఏ. జగదీ శ్వర్ గౌడ్ ఫిర్యాదు మేరకు వి చారణ ప్రారంభించగా, ఒక వ్యక్తి సమర్పించిన జనన ధృ వీకరణ పత్రం మున్సిపల్ కార్యాలయ రికార్డుల్లో లేకపోవ డంతో మోసం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మావల ఇన్స్పెక్ట ర్ కె. స్వామి ఆధ్వర్యంలో ప్ర త్యేక బృందందర్యాప్తు చేపట్టి మే 7న ఐదుగురు నిందితుల ను అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన నిందితులు ఓసా రవికు మార్ (విద్యార్థి),షేక్ అమీర్ (నిరుద్యోగి), అబ్దుల్ ము జా హిద్ (కిరాణా దుకాణదారు డు),అబ్దుల్ తన్వీర్ (విద్యా ర్థి / కంప్యూటర్ వ్యాపారి) అడపా సంతోష్ (మీసేవా కేంద్రం నిర్వాహకుడు)మరో నిందితుడు జునైద్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపా రు.నిందితులు మొబైల్ ఫోన్లు, పిడిఎఫ్ ఎడిటింగ్ యాప్స్ ఉపయోగించి నకిలీ జనన ధృవీకరణ పత్రాలు, ఓ టర్ ఐడీ కార్డులు, ఆధార్ కా ర్డుల్లో మార్పులు చేసి అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ప్రభుత్వ పథకాలు పొందేలా చేస్తామని



నమ్మబలికి ఒక్కో పత్రానికి రూ.1500 నుండి రూ.3000 వరకు వసూలు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుండి 28 0కు పైగా డిజిటల్ పత్రాలు ఉన్న మొబైల్ ఫోన్లు, నకిలీ ఓట ర్ కార్డులు, నకిలీ జనన ధృవీకరణ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూ చనలు చేశారు. జనన ధృవీకరణ పత్రాలు వంటి ప్రభుత్వ పత్రాలను కేవలం మున్సిపల్ కార్యాలయం లేదా అధికారిక మీ సేవా కేంద్రాల ద్వారానే పొందాలని సూచించారు. అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని త్వరగా పత్రాలు తయారు చేస్తామని చెప్పే వ్యక్తులను నమ్మవద్దని తెలిపారు.నకిలీ పత్రాలను వినియోగించడం కూడా చట్టరీత్యా నేరమని, అటువంటి పత్రాలు భవిష్య త్తులో ధృవీకరణ సమయం లో తిరస్కరణకు గురయ్యే అ వకాశం ఉందని తెలిపారు. అనుమానాస్పదంగా పత్రాలు త యారు చేస్తున్న వ్యక్తులపై వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా సమీప ప్రభుత్వ కార్యా లయానికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, మావ ల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాంత్ ఐపిఎస్, సిఐ కర్ర స్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ అధికారులకు డిజిటల్ సేవలపై శిక్షణ కార్యక్రమం

**ఉట్నూర్,మే 7( ప్రజాజ్యోతి )** ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) ఈ ఇంట్లో పని చేస్తున్న అధికారులకు ఐ టి డి ఏ పి ఓ చాంబర్లో గురువారం మధ్యాహ్నం ఏ పీ ఓ జాదవ్ వసంతరావు ఆధ్వర్యంలో కార్యాలయంలోని అన్ని శాఖల యూనిట్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వ కార్యాలయ వ్యవస్థలో సమర్థవంతంగా వినియోగించుకోవడం, కార్యనిర్వహణను మరింత వేగవంతం చేయడం మరియు అధికారుల పనితీరును మెరుగుపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఏ పి ఓ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో డిజిటల్ విధానాల వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి అధికారి సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకోవడం అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇ-ఆఫీస్ విధానం ద్వారా ఫైళ్ల నిర్వహణ, సమాచారం మార్పిడి, ఆన్‌లైన్ కమ్యూనికేషన్ వంటి అంశాలు మరింత సులభతరం అవుతున్నాయని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఇ-ఆఫీస్ వంటి డిజిటల్ ఆఫీస్ టూల్స్ వినియోగ విధానం, అధికారిక డ్రాఫ్టింగ్‌ను మెరుగుపరచడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం, వాయిస్ టు టెక్స్ట్ కన్వర్టర్ల ద్వారా వేగవంతమైన నోట్స్ మరియు నివేదికల తయారీ, గూగుల్ డ్రైవ్ ద్వారా డాక్యుమెంట్ల భద్రపరచడం మరియు షేరింగ్ వంటి అంశాలపై సమగ్ర



అవగాహన కల్పించారు.అలాగే కార్యాలయ నిర్వహణలో సమయపాలన, డేటా భద్రత, ఆన్‌లైన్ డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్ వంటి విషయాల ప్రాధాన్యతను కూడా వివరించారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత పారదర్శకంగా మరియు వేగవంతంగా అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల యూనిట్ అధికారులు, సిబ్బంది పాల్గొని డిజిటల్ టూల్స్ వినియోగంపై సందేహాలు నివృత్తి చేసుకున్నారు. శిక్షణ కార్యక్రమం అధికారులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాల్గొన్న వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## జిల్లాలో వేగంగా సాగుతున్న డిజిటల్ జనగణన ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 7 ,( ప్రజాజ్యోతి ).**జిల్లాలో డిజిటల్ జనగణన-2027 ప్రక్రియ పకడ్బందీగా సాగుతోందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వెల్లడించారు. గురువారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి జనగణన - 2027 విధివిధానాలు, సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులకు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాల్ నుండి ఆయన జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నివేదికను వివరిస్తూ, జిల్లాలో ఇప్పటివరకు 93.844 శాతం స్వయం గణన పూర్తయిందని, ఇప్పటి వరకు 12897 విజయవంతంగా ముగిశాయని వివరించారు. జనగణన విధుల్లో పాల్గొనే సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టిసారించి, జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 44 శిక్షణా బ్యాచ్‌లు వంద శాతం లక్ష్యాన్ని చేరుకున్నాయని వివరించారు. క్షేత్రస్థాయి నిర్వహణకు కీలకమైన 1551 హౌస్ లిస్టింగ్ బ్లాక్ డీమార్కేషన్ ప్రక్రియను ఆన్‌లైన్ పోర్టల్‌లో వంద శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవసరమైన కిట్ల పంపిణీ వేగంగా జరుగుతోందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు బి.వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సి పి ఓ జీవరత్నం, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన మొక్కజొన్నను నిబంధనలు లేకుండా కొనుగోలు చేయాలి

**నేరడిగొండ మే 07(ప్రజాజ్యోతి):** మండల కేంద్రం లోని మార్కెట్ యార్డులో మొక్క జొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. మారుతున్న వాతావరణ పరిస్థి తుల వల్ల ఒక్కసా రిగా కురిసిన అ కాల వర్షానికి మార్కెట్ యార్డ్‌కు అమ్మకానికి తెచ్చి న మొక్కజొన్న పంట పూర్తిగా



మార్కెట్ యార్డులో తడిసిన మొక్కజొన్న

తడిసిపోయింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట, చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం ముంచెత్తడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. కొనుగోలు కేంద్రంలో తగిన రక్షణ చర్యలు లేకపోవడం, వాతావరణం వేగంగా మారడంతో పంటను కాపాడుకోలేకపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన మొక్కజొన్నపై ప్రభుత్వం ఎలాంటి కఠిన నిబంధనలు లేదా ఆంక్షలు విధించకుండా, మానవతా దృక్పథంతో వెంటనే కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. నష్టపోయిన తమను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుని, మద్దతు ధర కల్పించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మోడల్ సోలార్ గ్రామంగా ఎం పి కైన హీరాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి,



**ఆదిలాబాద్ బ్యూరో,మే 7, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ సర్కిల్ పరిధి లో ని ఇంద్రవెల్లి మండలంలో మో డల్ సోలార్ గ్రామంగా ఎంపికై న హీరాపూర్ గ్రామాన్ని గురువారం ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐ.ఏ.ఎ స్ సందర్శించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐ.ఏ.ఎస్ మాట్లాడు తూ హీరాపూర్ గ్రామంలో సర్వేపూర్తి అయ్యిందని ఎంపికైన గృహాలు, వ్యవసాయ కనెక్షన్లకు పనులు ప్రారంభించాలని రెడ్కో అధికారులను ఆదేశించారు. ఎటువంటి స మస్యలు ఉన్నామ దృష్టికి తీసుకు రావాలని చెప్పారు. సీఎండీ వెంట సి.ఈ జయవంత్ రావు చౌహాన్, డి.ఈ ఉ ట్నూర్ రాం సుబ్బా రెడ్డి , ఏ. డీ ఈ రోహి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో తడిసిన ధాన్యం కొనుగోలుకు చర్యలు

**బోరంచు శ్రీకాంత్ రెడ్డి**

**ఆదిలాబాద్ మార్కెట్ యా ర్డును సందర్శించి పరిస్థితిని సమీక్షించిన ఎమ్మెల్యే పాయ ల్ శంకర్, చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ వ్యవసా య మార్కెట్ యార్డుకు అమ్మకానికి తీసుకువచ్చిన మొక్కజొన్న, జొన్న ధాన్యాలు గురువారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షానికి తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొంతమంది రైతులకు చెందిన ధాన్యం వర్షపు నీటిలో కొట్టు కుపోయిన ఘటన చోటుచే సుకుంది. ఈ విషయం తెలు సుకున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి హుటా హుటిన మార్కెట్ యార్డుకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలు సుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు, వ్యవసాయ శాఖ మం త్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసు కుంటామని, రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడ టానికి కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ఆదు కుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ అధికారులు, సిబ్బంది రైతులు ఉన్నారు.

## వరదలపై మాక్ డ్రిల్ నిర్వహణకు వీడియో కాన్ఫరెన్స్

**పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 7 ,( ప్రజాజ్యోతి ).**జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్ డి ఎమ్ ఎ) ఆధ్వర్యంలో వరదల సమ యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సహాయక చర్యలు, మాక్ డ్రిల్ నిర్వహణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర పరిస్థితుల్లో వివిధ శాఖల సమన్వయంతో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు ముంద స్తు ప్రణాళికలు సిద్ధంగా ఉంచాలని, సహాయక బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్‌తో పాటు, అదనపు కలెక్టర్ కిషోర్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్,జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు

## ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించిన కలెక్టర్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 7 ,( ప్రజాజ్యోతి ).**జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, సేకరించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మామడ, లక్ష్మణచాంద మండ లాల్లో పర్యటించిన కలెక్టర్, ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న గోదాములు, రైస్ మిల్లులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మామడ మండల కేంద్రంతో పాటు లక్ష్మణచాంద మండలం లోని తిరుపెల్లి గ్రామంలో ఉన్న రైస్ మిల్లుల ఆవరణలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి గోదాముల నిల్వ సామర్థ్యం, ధాన్యం భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మిల్లుల వద్ద సరిపడా టార్పాలిన్లు, ఇతర అవసరమైన వసతులు సిద్ధం గా ఉంచుకోవాలని మిల్లర్లకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిల్వ సామర్థ్యం విషయంలో ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని పేర్కొన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, తహసీల్దార్ సరిత, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు




**నేరడిగొండ, మే 07 (ప్రజాజ్యోతి):**మండలంలోని వాంకిడి గ్రామంలో ఆదిలాబాద్ వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డా. జి. మంజులత, డా. అనిత రైతుల కు సాగుపై కీలక సూచనలు చేశారు.యూరియా వాడకాన్ని తగ్గించి, అవసరానికి మించి రసాయన మందులు వాడకూడదని సూచించారు. పురుగు మందులు, ఎరువుల కొనుగోలు రశీదుల ను భద్రపరుచుకోవాలి. పంట మార్పిడి పద్ధతులు పాటించడం, విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల చీడపీడలను అరికట్టవచ్చు. సాగునీటిని పొదుపుగా వాడుతూ, చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటల్లో ఆశించే పురుగుల గుర్తింపు, సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ హరీష్, సర్పంచ్ లక్ష్మి ఉషాన్న, రాథోడ్ సందీప్, ముల్లవర్ రవి, గోవింద్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక దాడులు

**లభ్యమైన ఇనుప మేకులు, ఆక్సిజన్ సిలిండర్లు, ఇంజిన్లు, అల్యూమినియం కేబుల్స్, బ్యాటరీ స్వాధీనం**

**15 బృందాలతో జిల్లాలోని 7 మండలాలలో ఒకే కాలంలో దాడి**

**జిల్లాలో 9 స్క్రాప్ దుకాణాల వద్ద దొంగతనం కాబడ్డ అను మానాస్పదంగా ఉన్న వస్తువు ల స్వాధీనం**

**లభ్యమైన షాపుల యజమా నులపై ఆయా పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు,అరెస్ట్**

**దొంగ వస్తువులను కొన్న, కొన డానికి ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లాలో అసాం ఘిక కార్యకలాపాలను పూ ర్తిగా రూపుమాపాలనే ఉద్దే శంతో జిల్లాలు ఏకకాలంలో 15 బృందాల చేత పది మం డలాలలో స్క్రాప్ దుకాణాల పై మూకుమ్మడిగా బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ ఐపిఎస్ మాట్లాడుతూ దొంగతనం కాబడ్డ వ స్తువులను స్క్రాప్ దుకాణాలు ఎలాంటి పరిస్థితుల్లోనూ కొనవద్దని, కొన్న వారిపై చట్ట పరమైన కేసులు నమోదు చే యబడతాయని హెచ్చరించా రు. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, బేల, ఇచ్చోడ, నేరడిగొండ బోథ్ ఏకకాలంలో స్క్రాప్ దుకాణాలలో జిల్లా పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 9 స్క్రాప్ దుకాణాల వద్ద పలు వస్తువు లు లభ్యమైనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. లభ్యమైన షాపు లపై ఆయా పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించిన బడ్డ సరుకును వస్తువులను వాహ నాలను, రాగి లాంటి లోహాల ను కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నాలుగు కేసులు, ఇచ్చోడ పోలీస్ స్టేష న్ లో మూడు కేసులు, మావల పోలీస్ స్టేషన్ లో రెండు కే సులు నమోదు అయినట్లు తెలిపారు.

## టిటిడి ఆధ్వర్యంలో కళ్యాణ ఉత్సవాలు ఖానాపూర్ లో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు అంకం మౌనిక మహేందర్

ఖానాపూర్ మే 7( ప్రజా జ్యోతి )తిరుమల తిరుపతి వెంకటేశ్వరా స్వామి పరిణయఉత్సవాలు పురస్కరించుకొని స్థానిక ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ కాలనీ లో నెలకొన్న గోదా శ్రీకృష్ణ మందిరంలో శ్రీనివాస పద్మావతి కళ్యాణం ఆలయ అర్చకులు వొర్ధి పర్తి వెంకటరమణాచార్యులుటి టి కే రామకన్నన్ కళ్యాణశీ క్రతువు నిర్వహించారు. లోకకల్యాణ నిమిత్తం సర్వమానవాలి సుబిక్ష ముగా ఉండాలని అర్చకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు కొత్తపెల్లి సురేషకుమార్ గోదా గోష్టిబృందంకాలనీ వాసులు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## మాలి సంఘం మండల బాడీ ఎన్నిక 21న

**వాంకిడి సంఘ భవనంలో సమావేశం**

**అధిక సంఖ్యలో పాల్గొనాలి: రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ**



ఆసిఫాబాద్ మే 7 ప్రజా జ్యోతి వాంకిడి మండల మాలి సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కోసం 21-05-2026 గురువారం ఉదయం 11:30 గంటలకు మాలి సంఘ భవనంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్నూలె నారాయణ వెల్ల డించారు. మండల బాడీ, యూత్ బాడీ ఎన్నికలకు గ్రామ అధ్య క్షులు, పటేళ్లు, పెద్దలు, యువకులు హాజరుకావాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు గుర్నూలె మంగాజీ, మండల అధ్యక్షుడు వడ్డె బాబురావు, కోశాధికారి బి. కృష్ణాజీ, సర్పంచ్ వాడే పాండు, ఎస్. సుధాకర్, అదే బాబురావు, అదే శంకర్ పాల్గొన్నారు.

## విద్యుత్ పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలి

**-దండేపల్లిలో విద్యుత్ నష్టాన్ని పరిశీలించిన టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ**



దండేపల్లి, మే 7(ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలో ఇటీవల సంభవించిన విద్యుత్ నష్టాన్ని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కే. వరుణ్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల వ్యాప్తంగా విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా, నాణ్యతతో కూడిన మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.ఆయన వెంట విద్యుత్ శాఖ ఎస్ఈ రాజన్న, డీఈ కైసర్, ఏడీఈ ప్రభాకర్ రావు, ఏఈ బాపు మరియు ఇతర శాఖా సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా ఎమ్మెల్యే - సర్పంచ్



నేరడిగొండ, మే 07 ( ప్రజాజ్యోతి ):నేరడిగొండ మండలం బోరిగాం గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాదాస్ నగర్‌లో పేద కుటుంబానికి ప్రజాప్రతినిధులు ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన రాథోడ్ రవి కుమార్తె వివాహం ఉండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించారు.ఈ సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేయగా, గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ రూ.10 వేల నగదు సహాయాన్ని అందించారు. వారి సహాయానికి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఆపదలో ఉన్న పేద కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జొన్నల కొనుగోలు వేగవంతంగా ఎలాంటి ఇబ్బందులు లే కుండా చేపట్టాలి

**జొన్నల కొనుగోలుపై జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమీక్షలి**





ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)జిల్లాలో జొన్నల కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు, రైతులకు ఎటు వంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాల యంలో జొన్న కొనుగోళ్ల పై ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమా వేశాన్ని నిర్వహించి పలు ఆదే శాలు, సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా సౌకర్యాలు, గన్ని బ్యాగుల ఏర్పాటు, రైతులకు చెల్లిం పుల వంటి కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, జొన్నల కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, సేకరించిన జొన్నలను గోదాములకు తర లించడంలో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు మద్దతు ధర అందేలా కొనుగోలు ప్రక్రియను పార దర్శకగా పూర్తి చేయాలని అ ధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్.చిత్రు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మహేష్ కుమార్, జిల్లా సహకార అధికారి ఏం.సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, గిరిజన సహకార సంస్థ జిల్లా మేనేజర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను కలిసిన ఆదిలాబాద్ డిఆర్ఓ



ఉట్నూర్, మే 7 (ప్రజా జ్యోతి) ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఆదిలాబాద్ నూతన డిఆర్ఓ స్రవంతి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛ0 అందించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజల సమస్యలు పరిష్కరించడం అధికారులు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. డిఆర్వో వెంట ఉట్నూర్ తహసిల్దార్ కోట్నాక్ రఘునాథ్ పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి" లో గత నెల ( ఏప్రిల్ ,29 ) నాడు వచ్చిన ప్రత్యేక కథనం కు "స్పందన"

**జిల్లా కేంద్రంలోని "రాముని చెరువు" పై కుదించుకుపోతున్న రాముని చెరువు పై కథనం**

**హైదరాబాద్‌లో నీటిపారుదల శాఖ అధికారి ఈఎన్సీకి మంచిర్యాల జిల్లా సీనియర్ నాయకుల ఫిర్యాదు**


ప్రజాజ్యోతి

6 ప్రజాజ్యోతి

జిల్లా కేంద్రంలోని " రాముని చెరువు " పై ప్రత్యేక కథనం

మంచిర్యాల, 7, మే (ప్రజాజ్యోతి):జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కుదించుకుపోతున్న పరిస్థితులపై గత నెల ఏప్రిల్ 29 న "ప్రజాజ్యోతి"లో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి " స్పందన" లభిం చింది. చెరువు ఆక్రమణలు, చెరువు మధ్యలో రోడ్డు నిర్మాణం, మట్టి నింపడం, సుందరీకరణ పేరిట జరుగుతున్న పరిణా మాలపై కథనంలో ప్రస్తావించి న అంశాలు ప్రజల్లో చర్చనీయాంశమయ్యాయి. ఈ నేపథ్యంలో మంచిర్యాల జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు కాశెట్టి నాగేశ్వర రావు, తులా మధుసూదన్ రావు, బొలిశెట్టి తిరుపతి, బానోతు దాస్య నాయక్‌లు హైదరాబాద్ లోని నీటిపారుదల శాఖ ఈఎన్సీ జనరల్ రమేష్‌ను కలిసి రాముని చెరువును పరిరక్షించాలని గురువారం ( 7 న ) వినతిపత్రం సమర్పించారు. చెరువులో జరుగుతున్న ఆక్రమణలు, భూముల వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఈఎన్సీ రమేష్, రాముని చెరువు అంశాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.రాముని చెరువు సమస్యలను ప్రజల దృష్టికి తీసుకొచ్చిన "ప్రజాజ్యోతి" ప్రత్యేక కథనంపై స్థానికులు, పర్యావరణ ప్రేమికులు అభినందనలు వ్యక్తం చేశారు. ప్రజ సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నందుకు "ప్రజాజ్యోతి"కు కృతజ్ఞతలు తెలిపారు.

## వాంకిడిలో 15 రోజుల ప్రజాపాలన ప్రచారం

గడపగడపకూ కాంగ్రెస్ శ్రేణులు

పథకాలపై ఇంటింటికీ అవగాహన: గుర్నూలె నారాయణ



ఆసిఫాబాద్ మే 7 ప్రజా జ్యోతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వాంకిడి మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "ప్రజాపాలన విస్తృత అవగాహన కార్యక్రమం" గ్రామగ్రామాన కొనసాగుతోంది. మండల అధ్యక్షుడు గుర్నూలె నారాయణ నాయకత్వంలో గత శనివారం నుంచి 15 రోజుల పాటు ప్రతి గ్రామంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అర్హతలు, సేవల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సమస్యలను తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో గుర్నూలె మెంగజీ, బెందరే కృష్ణాజీ, జాబురే గణేష్, మండోకర్ దాదాజీ, యూత్ అధ్యక్షుడు అనిల్, ఉప్పుల కృష్ణ, సిడం సురేష్ తదితరులు పాల్గొన్నారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

సామెల గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం



ఆసిఫాబాద్ మే 7 ప్రజా జ్యోతి రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని గురువారం సామెల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు రైతులకు పలు వ్యవసాయ అంశాలపై సూచనలు, సలహాలు అందించారు. యూరియా, రసాయన ఎరువుల అధిక వాడకం వల్ల కలిగే నష్టాలు, పంట మార్పిడి అవసరం, నీటి ఆదా పద్ధతులు, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాల సాగు, సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యతపై వివరించారు. రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే మార్గాలను సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వ్యవసాయ అధికారి, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో మూడో ర్యాంకు: కనిష్కకు అభినందనల వెల్లువ

శిశు మందిర్ పూర్వ విద్యార్థిని ప్రతిభకు ఘన సన్మానం



ఆసిఫాబాద్, మే 7 ప్రజా జ్యోతి ఆసిఫాబాద్ శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థిని కాంద్రే కనిష్క కుమారి పదో తరగతిలో జిల్లా మూడో ర్యాంకు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. కనిష్కను పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు చిలువేరు వెంకన్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భువనగిరి సతీష్ బాబు, ఉపాధ్యక్షులు వేణు గోపాల్, జాయింట్ సెక్రటరీ సంతోష్ శాలువాతో సత్కరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్, ఉబెద్ బిన్ యహ్యా, తారీక్, పుల్లూరి శంకర్ సన్మానించారు. హిందూ సమాజ్ బ్రాహ్మణవాడ తరపున ప్రదీప్ దేశ్ముఖ్, వారణాసి శ్రీనివాస్, ప్రవీణ్ దేశ్ముఖ్, కన్నెపల్లి సురేష్, ప్రవీణ్ కుమార్, మహేష్ సాయి అభినందించారు. హిందూ సంఘ సభ్యులు వైరాగడే సాయి, రాపర్తి నరేష్, రాపర్తి నవీన్, సదుల ప్రశాంత్ పాల్గొన్నారు.

# జిల్లాలో విద్యా సంస్కరణలకు శ్రీకారం

### మే 11 నుండి 'విద్యా వారోత్సవాలు

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా







ఆదిలాబాద్ బ్యూరో, మే 7, (ప్రజా జ్యోతి)ఈ నెల 11 నుండి 17 వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే 'విద్యా వారోత్సవాలు' సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల నిర్వహణ, ఇతర అంశాలపై గురువారం స్థానిక రిమ్స్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తో ఆయన కలిసి అవగాహన సదస్సు నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో విద్యా వ్యవస్థను బలోపేతమే లక్ష్యంగా, అంగన్వాడీ పిల్లలను ప్రాథమిక పాఠశాలల్లో, ప్రాథమిక విద్యపూర్తి చేసిన వారిని ఉన్నత పాఠశాలల్లో 100% చేర్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బడి మానేసిన (డ్రాపౌట్స్) పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు 'విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్'ను పక్కాగా నిర్వహించాలని, పట్టణ ప్రాంతాల్లోని స్లమ్ ఏరియాలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక బృందాలతో సర్వే చేపట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించని 312 మంది విద్యార్థుల కోసం మే 12 నుండి ఉట్నూర్, ఇచ్చోడ, గజిబెడ్ నంబర్ 1 హైస్కూళ్లలో ప్రత్యేక రెమెడియల్ క్యాంపులను ఏర్పాటు చేసి, విద్యార్థులకు ఉచిత అల్పాహారం, భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే, పీఎంశ్రీ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక సమ్మర్ క్యాంపులు నిర్వహించి కోడింగ్, యోగా, క్రీడలు వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారని, శాస్త్రీయ దృక్పథం కోసం సైన్స్ పార్కుల సందర్శనతో పాటు ఖాళీ ప్రభుత్వ భవనాల్లో 'స్పేస్ ల్యాబ్ ల' ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, ఆగష్టు 15 నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 100% గ్యాస్ వినియోగం జరగాలని లక్ష్యంగా నిర్దేశించారు. కట్టెల పొయ్యిల వాడకం వల్ల కలిగే పొగతో విద్యార్థులు, వంట మనుషుల ఆరోగ్యం దెబ్బతిన కుండా పెండింగ్లో ఉన్న గ్యాస్ కనెక్షన్లను వెంటనే పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల పనితీరుపై కఠినంగా వ్యవహరించాలని, గుర్తింపు లేని పాఠశాలలను సీజ్ చేయాలని అధికారులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు జరిపినా లేదా అధిక ఫీజులు వసూలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారోత్సవాల ముగింపులో భాగంగా గ్రంథాలయ దినోత్సవం, కళా ఉత్సవాలు, జవహర్ బాల్ భవన్ డే వంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలని, ఇంగ్లీష్ మీడియం అమలు, 'యుడైస్' డేటా అప్ డేషన్కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం డైట్ కళాశాల వెనుక గల సైన్స్ పార్క్ ను మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకొచ్చిన సందర్భంగా కలెక్టర్, అదనపు కలెక్టర్లను విద్యాశాఖ అధికారులు, సైన్స్ ఫోరం సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీ జీ ఈ డబ్ల్యు ఐ డి సి ఈఈ రవీందర్, పంచాయతీరాజ్ ఈఈ శివరాం, జిల్లా పౌర సరఫరాల అధికారి నందిని, డిఎల్పిఓ ఫణిందర్, మండల విద్యాశాఖ అధికారి సోమయ్య, ఎంఈఓలు, ఇతర అధికారులు, విద్యా, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రసవానికి ముహూర్తం ఫిక్స్!అంతా మాఇష్టం!



మంచిర్యాలరూరల్ మే07(ప్రజాజ్యోతి)మంచిర్యాల పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రులలో ప్రసవాలపై ఒక కొత్త ట్రెండ్ ఆందోళన కలిగిస్తోంది. పంచాంగం ప్రకారం "మంచి ముహూర్త సమయంలో" బిడ్డ పుట్టాలని భావిస్తున్న కుటుంబాలు,గర్భధారణ పూర్తికాకముందే డెలివరీ చేయాలని ఆసుపత్రులపై ఒత్తిడి తెస్తున్నాయి అని సమాచారం. పట్టణంలో దాదాపుగా 32 ప్రైవేట్ మెటర్నిటీ ఆసుపత్రులు ఉన్నాయి. స్థానికంగా సేకరించిన సమాచారం ప్రకారం ఒక నెలలో సుమారు100 ప్రసవాలు జరుగుతాయని అంచనా,ఆ ప్రసవాలలో ముఖ్యంగా గణనీయమైన శాతం ముహూర్తాల ప్రభావంతో ముందుగా జరుగుతున్నాయని సమాచారం తెలిసింది. కొందరు వైద్యులు దీనిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నప్పటికీ, పేషెంట్ల ఒత్తిడితో అంగీకరించాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. వైద్య నిపుణులు మాత్రం ఇది ప్రమాదకరమని స్పష్టం చేస్తున్నారు. గర్భంలో శిశువు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందడానికి కనీసం37 వారాల నుండి సుమారు42 వారాల సమయం అవసరం. ముందస్తు ప్రసవం వల్ల శిశువుకు శ్వాసకోశ సమస్యలు, బరువు తక్కువగా ఉండటం వంటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. గర్భిణీల ప్రసవానికి సంబంధించి వారి కుటుంబ సభ్యుల సమక్షంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భం దాల్చిన మహిళలకు తన గర్భం నుండి శిశువుకు జననానికి సంబంధించి సలహా సూచనలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. లేని పక్షంలో అవగాహన లేని వారి వలన అనార్థాలు జరిగే ఆస్కారం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బస్వ లక్ష్మి నర్సయ్య, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు



మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మి నర్సయ్య ఆరోపించారు.మంచిర్యాల జిల్లాలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రసీదు ఇవ్వాలని, అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులకు ఎకరా కు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని మొన్న లక్షెట్టిపేట్ మండలంలో చనిపోయిన నలుగురు రైతులకు ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన రహదారిపై రైతు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంను చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వ లక్ష్మి నర్సయ్య, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరుగు పేరుతో రైతులు పండించిన ధాన్యాన్ని బస్తాకు నాలుగు కిలోల చొప్పున దోచుకుంటుం దని, కాంట పెట్టిన ధాన్యాన్ని లారీల కొరతతో తరలించడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బస్వ లక్ష్మి నర్సయ్య విమర్శించారు.. స్థానిక ఎమ్మెల్యేలు రైస్ మిల్లర్లతో కుమ్మక్కై కమీషన్ల కోసం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి షరతులు లేకుండా ధాన్యాన్ని తక్షణమే కొనుగో లు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని విమర్శించా రు. రైతులు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర హామీ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక రైతులు ఎండలో, వర్షంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, రైతులపై తరుగు భారం మోపడం దారుణమని, దీనివల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాలు తీసుకురావాలని సూచించా రు. రైతు సమస్య లను పరిష్కరించక పోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. రైతు సంక్షేమమే దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొంటూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్, కొయ్యల ఎమాజీ, కోడి రమేష్, గోపతి రాజన్న, అమిరిశెట్టి రాజ్ కుమార్, కుర్రె చక్రి, సత్రం రమేష్, రంగ శ్రీశైలం, వీరమల్ల హరి గోపాల్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏల నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరు ఆగదు

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



**మంచిర్యాల/రెబ్బెన , 7,మే (ప్రజా జ్యోతి):** ఈ నెల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న వీఓఏల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వీఓఏలు, మహిళా సంఘాలు, కార్మికులు, ప్రజాసంఘాలు సమ్మెలో భాగస్వాములు కావాలని కోరారు.ఇరవై ఏళ్లుగా సెర్ప్ పరిధిలో పనిచేస్తున్న 18 వేల మంది వీఓఏలకు కేవలం రూ.5 వేలే చెల్లిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోందని ఆయన విమర్శించారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు మహిళా సంఘాలను నడిపిస్తూ, ప్రభుత్వ పథకాలను గ్రామ గ్రామాన అమలు చేస్తున్న వీఓఏలకు ఇంత తక్కువ పారితోషికం ఇవ్వడం అన్యాయమని మండిపడ్డారు.నిత్యావసరాలు కొనలేని పరిస్థితి, పిల్లల ఫీజులు చెల్లించలేని ఆర్థిక ఇబ్బందుల్లో వీఓఏలు జీవిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇది వేతనం కాదని, ప్రభుత్వం విసిరే ఎంగిలి మెతుకులేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు వీఓఏల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత 58 జీవో తీసుకొచ్చి వారి హక్కులను హరించింద ని ఆరోపించారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లు కేటాయించే ప్రభుత్వం, పేదింటి మహిళలకు నెలకు రూ.20 వేల కనీస వేతనం ఇవ్వడానికి వెనుకాడు తోందన్నారు.ఈ నెల 18 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మె ద్వారా వీఓఏలను వెంటనే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఎంఎస్‌సీసీ లేదా సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, కనీస వేతనం 20 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించడంతో పాటు అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని, వీఓఏలకు వ్యతిరేకంగా ఉన్న 58 జీవోను వెంటనే రద్దు చేయాలని కోరారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డిమాండ్లు పరిష్కరించకపోతే 18 నుంచి గ్రామాల్లో పొదుపు సంఘాల కార్యకలాపాలు స్తంభిస్తాయని హెచ్చరించారు. అవసరమైతే కలెక్టరేట్లు, మండల కార్యాలయాలను ముట్టడిస్తా మని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కోశాధికారి గజెల్లి భీమేష్, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, కృష్ణ, రవి, రజిత, సులోచన తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెబ్బెన ఏపీఎం జాడి దుర్గయ్యకు సమ్మె నోటీసు అందజేశారు.

# మంచిర్యాల టూ టౌన్‌కు ఫుట్ ఓవర్ బ్రిడ్జి

ఎట్టకేలకు నెరవేరనున్న ప్రజల చిరకాల కల

బీజేపీ నాయకుల కృషితో రూ.4 కోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు





**మంచిర్యాల, 7,మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని టూ టౌన్ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తు న్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి కల ఎట్టకేలకు సాకారం కానుంది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు 4 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు సాధనలో బీజేపీ నాయకులు చేసిన నిరంతర కృషి కీలక పాత్ర పోషించిందని స్థానికులు అభిప్రాయపడుతు న్నారు. మంచిర్యాల టూ టౌన్ ప్రాంతంలో అండర్ బ్రిడ్జి ప్రారంభించిన తర్వాత రైల్వే గేట్ మూసివేయడంతో వన్ టౌన్ -- టూ టౌన్ మధ్య నడిచి వెళ్లే ప్రజలు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, దినసరి కూలీలు ప్రతిరోజూ రైల్వే ట్రాక్ దాటి ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. పలు ప్రమాదాల భయంతో ప్రజలు ఎప్పటి నుంచో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని కోరుతు న్నారు.ఈ సమస్యను పరిష్కరించేందుకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో పలు మార్లు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంఎల్సీ అంజి రెడ్డి, అలాగే సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య తీవ్రతను వివరించ డంతో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు స్పందించి గత ఏడాది అక్టోబర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేశారు.ప్రస్తుతం ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల ప్రారంభానికి అవసరమైన ప్రక్రియలు కొనసాగుతు న్నాయి. రైల్వే అధికారులు మున్సిపల్ కమిషనర్‌కు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం లేఖ రాయగా, వెంటనే క్లియరెన్స్ ఇస్తే పనులు త్వరగా ప్రారంభమయ్యే అవకాశం ఉందని బీజేపీ నాయకులు అంటున్నారు. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే 57, 56, 55, 23 డివిజన్ల ప్రజలకు భారీ ఊరట లభించనుంది. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సురక్షితంగా రాకపోకలు సాగించగలుగుతారు. మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, వ్యాపారులు సులభంగా వన్ టౌన్ -- టూ టౌన్ ప్రాంతాల మధ్య ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది. రైల్వే ట్రాక్ దాటే ప్రమాదకర పరిస్థితుల కు పూర్తిస్థాయిలో ముగింపు పడనుంది.ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుం దని, ప్రజల అవసరాలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు సాధించడంలో పార్టీ నాయకులు కట్టుబడి పనిచేస్తున్నారని స్థానికులు తెలిపారు. మంచిర్యాల పట్టణ అభివృద్ధిలో ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి కీలక మైలురాయిగా నిలవనుందని అభిప్రాయా లు వ్యక్తమవుతున్నాయి.

# అంబేద్కర్ ఆశయాలతో సమాజ అభ్యున్నతే లక్ష్యం

## మహిళల సాధికారతకు అంబేద్కర్ చూపిన మార్గం ఆదర్శం

## మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి

**మంచిర్యాల, 7,మే (ప్రజా జ్యోతి):** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని కార్మిక, గనుల శాఖ మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించా రని కొనియాడారు. ముఖ్యంగా మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక అవకాశాలు కల్పించేలా అంబేద్కర్ ఆలోచనలు, చర్యలు ఉన్నాయని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా రిజర్వేషన్లకు మార్గం సుగమం చేశారని అన్నారు.తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో మహిళా బిల్లుకు మద్దతు తెలిపిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. తన సతీమణి కూడా మహిళల సాధికారత, సామాజిక చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా విద్యా, సామాజిక రంగాల్లో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ పేరుతో నిర్వహిస్తున్న విద్యాసంస్థల ద్వారా నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య అందిస్తున్నా మన్నారు. నాగోల్ బండ్ల గూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయంలో జిఎస్ఐ సదర్న్ రీజియన్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎస్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. తన తండ్రి, మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ఆయన ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. ప్రజలకు సహాయం చేయడం, సామాజిక బాధ్యత తో ముందుకు సాగడం వంటి విలువలను తన తండ్రి నుంచే నేర్చుకున్నామని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సేవలు సమర్థవంతంగా కొనసాగు తున్నాయన్నారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాను అరికట్టడంలో అధికారులు మరింత లోతుగా అధ్యయ నం చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిఎస్ఐ సేవల పునరుద్ధరణ, అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం వెయ్యి కోట్లకు పైగా నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ప్రస్తుతం వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, చిన్నస్థాయి వ్యాపారాలను పెద్ద స్థాయికి తీసుకెళ్లే దిశగా



సహకరిస్తున్నామని మంత్రి తెలిపారు. ఐదు లక్షలతో ప్రారంభమైన వ్యాపారాలు నేడు కోట్ల రూపాయల వ్యాపారాలుగా ఎదిగి మరెందరికో ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని, అన్ని రంగాల్లో పురోగతికి సహకరించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిఎస్ఐ సదర్న్ రీజియన్ డీడీజీ బి. అజయ్ కుమార్ మాట్లాడుతూ, గత 175 సంవత్సరాలుగా జియోలా జికల్ సర్వే ఆఫ్ ఇండియా దేశానికి విశిష్ట సేవలు అందిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా జిఎస్ఐ వెయ్యికి పైగా ప్రాజెక్టులను నిర్వహిస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విభిన్న రకాల భౌగోళిక పరిశోధనలు కొనసాగుతున్నాయని చెప్పారు.జిఎస్ఐ సదర్న్ రీజియన్ ఏడీజీ మరియు హెచ్ఓడీ విజయ్ విష్ణుపాంత్ మూగల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జిఎస్ఐ సేవలు విస్తృతంగా కొనసాగు తున్నాయని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరి అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందిం చారన్నారు. దేశ సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని అంశాలను రాజ్యాంగంలో ప్రతిబింబింపజేశారని తెలిపారు.డిక్కీ ఉమెన్స్ వింగ్ జాతీయ అధ్యక్షురాలు అరుణ దాసరి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం రాత్రింబవళ్లు శ్రమించి రాజ్యాంగ రూప కల్పన చేపట్టారని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి రాజ్యాంగంలో అనేక అంశాలను పొందుపరిచారన్నారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన వర్గాల పురోగతికి అంబేద్కర్ విశేష కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను సమాజంలో ముందుకు తీసుకెళ్లడంలో మంత్రి డా. గడ్డం వివేక్ వెంకటస్వామి కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. ప్రజా నాయకుడిగా, మంత్రిగా ఆయన అంబేద్కర్ బాటలో నడుస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

# భారీ వర్షానికి ఇండ్ల రేకులు ధ్వంసం

**బాధితులను పరామర్శించిన వీఆర్వో శ్రీనివాస్, కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్**

**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురుగాలులకు నాల్గవ డివిజన్ పరిధిలో గల పలుచోట్ల ఇండ్లపై రేకులు పడి ధ్వంసమైన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ విషయాన్ని ఇక్కడి కార్పొరేటర్ శ్రీనివాస్ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లగా, గురువారం వీఆర్వో శ్రీనివాస్ ఆటో డ్రైవర్ ఎండి సాదిక్ పాషా నివాసంతో పాటు అమృత ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నాలుగో డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ, బాధితులకు ప్రభుత్వ పరంగా అందే నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఈదురుగాలులకు ఇంటి రేకులు పూర్తిగా పగిలిపోవడం తో బాధిత కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కార్పొరేషన్,




విద్యుత్ శాఖ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాత విద్యుత్ స్తంభాలు, వైర్లు ఈదురుగాలులకు తీవ్రంగా ఊగుతున్నాయని, ఎక్కువ దూరం ఉన్న ప్రాంతాల్లో అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు, ఇండ్లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

## ప్రమాద బీమా చెక్కు పంపిణీ



**దండేపల్లి,మే 7(ప్రజాజ్యోతి) :** మండలంలోని మేడారిపేట యూనియన్ బ్యాంకులో గురువారం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన చెక్కును పంపిణీ చేశారు. మామిడిపల్లి గ్రామానికి చెందిన జంజీరాల ఫణీంద్ర వర్మ ప్రమాదవశాత్తు మరణించగా, ఆయన గతంలో చేసుకున్న బీమా ద్వారా మంజూరైన రూ. 2 లక్షల చెక్కును నామినీ హంసమ్మకు బ్యాంక్ మేనేజర్ రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్‌బీఐ సీఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు రవీందర్, నూతన్ కుమార్, హరీష్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి)** : రైతు సంక్షేమం లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల



ద్వారా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సందర్శించిన కలెక్టర్ కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా కొనుగోళ్లు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో మిల్లింగ్ సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే వరిని తప్పనిసరిగా శుభ్రపరచి నాణ్యత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా హమాలి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రైతుల నుంచి వరి ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేసి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైన్ అండ్ మినరల్ డెవలప్మెంట్ ఆక్ట్ 2015 వల్ల సింగరేణి కార్మికులకు కలిగిన నష్టాలు




**మంచిర్యాల, 7,మే (ప్రజా జ్యోతి):** భారతదేశ ఆర్థిక వ్యవస్థలో బొగ్గు పరిశ్రమకు కీలక స్థానం ఉంది. ముఖ్యంగా తెలంగాణ లోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లక్షలాది కుటుంబాలకు జీవనాధా రంగా నిలిచింది. స్వాతంత్ర్యానికి ముందునుంచే సాగుతున్న సింగరేణి బొగ్గు తవ్వకాల చరిత్ర కార్మిక పోరాటాలతో, ప్రజా ప్రయోజనాలతో ముడిపడి ఉంది.అయితే 2015లో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన మైన్ అండ్ మినరల్స్ (డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్) సవరణ చట్టం–2015 తర్వాత పరిస్థితులు వేగంగా మారాయి. ఈ చట్టం ద్వారా గనుల కేటాయింపులో వేలం విధానం, ప్రైవేట్ కంపెనీల ప్రవేశం, వాణిజ్య గనుల అనుమతులు పెరగడంతో ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. ముఖ్యంగా సింగరేణి కార్మికుల్లో ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమం, భవిష్యత్తు అవకాశాలపై ఆందోళనలు పెరిగాయి. 2015లో కేంద్ర ప్రభుత్వం గనుల రంగంలో పారదర్శకత తీసుకురావాలని, ఉత్పత్తి పెంచాలని, ప్రైవేట్ పెట్టు బడులను ఆకర్షించాలని పేర్కొంటూ ఈ చట్టాన్ని సవరించింది. బొగ్గు బ్లాకులను వేలం ద్వారా కేటాయించడం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. తర్వాతి దశలో వాణిజ్య బొగ్గు తవ్వకాలకు కూడా ప్రైవేట్ సంస్థలకు అవకాశం కల్పించింది. దీనివల్ల ప్రభుత్వ రంగ సంస్థల ఆధిపత్యం తగ్గి, పోటీ పెరిగింది.ప్రభుత్వం దీన్ని “సంస్కరణ”గా ప్రచారం చేసినా, కార్మిక సంఘాలు మాత్రం ఇది ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచే చర్యగా అభివర్ణించాయి. ముఖ్యంగా సింగరేణి వంటి సంస్థల్లో దీని ప్రభావం తీవ్ర మైందని విమర్శించాయి. ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం సింగరేణి సంస్థలో ఒకప్పుడు లక్షలాది మంది పనిచేసే వారు. కాలక్రమేణా యాంత్రీ కరణ పెరిగినా, ఇప్పటికీ వేలాది కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడి ఉన్నాయి. కానీ ప్రైవేట్ గనుల ప్రవేశంతో కొత్త నియామకాలు తగ్గి పోయాయి. ప్రభుత్వ రంగ సంస్థలు వ్యయ నియంత్రణ పేరుతో ఉద్యోగాలనుకుదిస్తూ వస్తున్నాయి.ఒకప్పుడు రిటైర్ అయిన కార్మికుల స్థానంలో కొత్త ఉద్యోగులను నియ మించే పద్ధతి ఉండేది. ఇప్పుడు కాంట్రాక్ట్ విధానం పెరగడంతో శాశ్వత ఉద్యోగాలు దాదాపు కనుమరుగవుతున్నాయి. దీనివల్ల యువతలో తీవ్ర నిరాశ నెలకొంది.కాంట్రాక్ట్ విధానం విస్తరణమైన్ అండ్ మినరల్ చట్టం తర్వాత ప్రైవేట్ ప్రభావం పెరగడంతో కాంట్రాక్ట్ కార్మిక వ్యవస్థ మరింత విస్తరించింది. శాశ్వత ఉద్యోగులకు లభించే వేతనాలు, వైద్య సదుపా యాలు, నివాసాలు, పెన్షన్, భద్రతా ప్రమాణాలు కాంట్రాక్ట్ కార్మికులకు దాదాపు అందడం లేదు. దీంతో ఒకే గనిలో పనిచేస్తున్న కార్మికుల మధ్య అసమానత లు పెరిగాయి. పని మాత్రం ఒకటే అయినా, వేతనం, హక్కులు, భద్రతలో భారీ తేడాలు కనిపిస్తున్నాయి. సంక్షేమ పథకాలపై ముప్పు సింగరేణి సంస్థ కేవలం ఉద్యోగాలు మాత్రమే కాదు, కార్మికుల పిల్లలకు విద్య, ఆసుపత్రులు, కాలనీలు, తాగునీరు, సామాజిక భద్రత వంటి అనేక సంక్షేమ కార్య క్రమాలకు ప్రసిద్ధి చెందింది. కానీ లాభాలే ప్రధాన లక్ష్యంగా ప్రైవేట్ విధానాలు అమల వుతున్న నేపథ్యంలో సంక్షేమ వ్యయం తగ్గే ప్రమాదం ఉంది. ప్రైవేట్ సంస్థలు ఎక్కువగా లాభాలపైనే దృష్టి పెట్టడం వల్ల కార్మిక సంక్షేమం వెనుకబడుతుందనే భయం ఉంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో కార్మిక కాలనీల అభివృద్ధి మందగించిందని సంఘాలు ఆరోపిస్తున్నాయి. కార్మిక సంఘాల బలహీనత సింగరేణి చరిత్రలో కార్మిక సంఘాలకు ముఖ్యమైన పాత్ర ఉంది. వేతనాలు, భద్రత, పని గంటలు, బోనస్ వంటి అంశాల కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. కానీ ప్రైవేటీకరణ పెరిగేకొద్దీ యూనియన్ శక్తి తగ్గే ప్రమాదం ఉంది. ప్రైవేట్ రంగంలో యాజమాన్యాలు కార్మిక సంఘాలపై ఒత్తిడి తెచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల కార్మికులు తమ హక్కుల కోసం పోరాడే పరిస్థితి బలహీనపడవచ్చు. భద్రతా సమస్యలుందిబొగ్గు గనుల్లో పని అత్యంత ప్రమాదకరం. గనిప్రమాదాలు, గ్యాస్ లీకులు, నేలచరియలు, ఆరోగ్య సమస్యలు తరచూ ఎదురవుతుంటాయి. ప్రభుత్వ రంగ సంస్థల్లో భద్రతా ప్రమాణాలకు కొంత ప్రాధాన్యం ఉన్నప్పటికీ, ప్రైవేట్ రంగంలో ఖర్చు తగ్గింపు పేరుతో భద్రతను నిర్లక్ష్యం చేసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భద్రతా ప్రమాణాలు తగ్గితే కార్మికుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. ఇది కేవలం ఉద్యోగ సమస్య మాత్రమే కాదు, మానవ హక్కుల సమస్య కూడా.స్థానిక ఆర్థిక వ్యవస్థపై ప్రభావంసింగరేణి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. బొగ్గు ఆధారంగా విద్యుత్ ఉత్పత్తి, రవాణా, చిన్న వ్యాపారాలు, వేలాది ఉపాధులు కొనసాగు తున్నాయి. ఉద్యోగాలు తగ్గితే స్థానిక ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుంది.ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ఆసిఫాబాద్ జిల్లాల్లో సింగరేణి ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఉంది. గనుల ప్రైవేటీకరణ పెరిగితే ఈ ప్రాంతాల్లో నిరుద్యోగం, వలసలు, సామాజిక అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది.ప్రభుత్వ వాదన – – కార్మిక సంఘాల అభ్యంతరాలు కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ చట్టం వల్ల ఉత్పత్తి పెరుగుతుందని, పోటీ వల్ల సామర్థ్యం మెరుగవుతుందని చెబుతోంది. కానీ కార్మిక సంఘాలు మాత్రం “లాభాల కోసం ప్రజా రంగాన్ని బల హీనపరుస్తున్నారు” అని ఆరోపిస్తున్నాయి.ప్రభుత్వ రంగ సంస్థలు కేవలం లాభాల కోసం కాకుండా సామాజిక బాధ్యతతో పనిచేస్తాయని, ప్రైవేట్ సంస్థలు మాత్రం లాభాలకే పరిమితం అవుతాయని కార్మిక నేతలు చెబుతున్నారు.ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి కాంట్రాక్ట్ విధానాన్ని తగ్గించాలికార్మిక భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలికార్మిక సంక్షేమ పథకాలను కొనసాగించాలి ప్రైవేటీకరణపై స్పష్టమైన విధానం ప్రకటించాలి కార్మిక సంఘాలతో చర్చలు జరపాలి మైన్ అండ్ మినరల్ డెవలప్మెంట్ ఆక్ట్–2015 గనుల రంగంలో పెద్ద మార్పులకు నాంది పలికింది. అయితే ఈ మార్పులు కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉండకూడదు. సింగరేణి కేవలం ఒక సంస్థ కాదు; అది తెలంగాణ కార్మిక వర్గ చరిత్ర, పోరాటాల ప్రతీక. ౖ వేలాది కుటుంబాల జీవనాధారం..... సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగాన్ని బలహీనపరచడం, ఉద్యోగ భద్రతను ప్రమాదం లోకి నెట్టడం, కాంట్రాక్ట్ విధానాన్ని విస్తరించడం వంటి చర్యలు దీర్ఘకాలంలో సమాజానికి నష్టమే. అభివృద్ధి అంటే కేవలం ఉత్పత్తి పెరగడం కాదు; కార్మికుడి జీవితం మెరుగుపడటం కూడా. సింగరేణి కార్మికుడి చెమటతో వెలిగే దేశం, అతని భవిష్యత్తును చీకటిలోకి నెట్టకూడదని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ అన్నారు.

## నేడు జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల ప్రాంగణంలో మహిళలకు - మినీ జాబ్ మేళా




**మంచిర్యాల, 7,మే ( ప్రజా జ్యోతి ):** నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా ఉపాధి కల్పన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8న మంచిర్యాలలో మినీ జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు జిల్లా అధికారి రవికృష్ణ తెలిపారు.ఈ జాబ్ మేళా శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. మహాత్మా కేర్ ఏజెన్సీలో 100 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన, 10వ తరగతి ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థు లు ఈ అవకాశానికి అర్హులని తెలిపారు. అర్హత గల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు

## నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**



**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి నాణ్యమై న వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారంకొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు సూచించారు. గురువారం జైపూర్ మండల కేంద్రం, చెన్నూర్ మండలం సోమనపల్లి, ఆస్నాద్ గ్రామాల లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. రైతులు తాలు, తప్ప, మట్టి గడ్డలు, అధిక తేమ లేని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకుల కు ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగు నీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు తదితర సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. రైతులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియపై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జైపూర్ మండలం ఇందారం లోని జయలక్ష్మి రైస్ మిల్, భీమారం మండల కేంద్రంలోని సమత ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను సందర్శించి, కొనుగోలు కేంద్రాల నుండి తరలించిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని సూచించారు. రోజుకు కనీసం 10 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచుకోవాలని ఆదేశించారు.తదుపరి చెన్నూర్, భీమారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంటర్మీడియట్ గోదాములను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పట్టాల మంజూరుపై కలెక్టర్ సానుకూల స్పందన



**రామకృష్ణాపూర్, మే 7(ప్రజా జ్యోతి):**క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో అర్హులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ చైర్‌పర్సన్ డాక్టర్ గొడిసెల సంధ్యారాణి రాజారమేష్ మంగళవారం కలెక్టర్ కుమార్ దీపక్‌ను కలిశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జీవో 76 ద్వారా వేలాది కుటుంబాలకు పట్టాలు ఇచ్చారని, ప్రస్తుత ప్రభుత్వంలో ఒక్కరికీ ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్,ఇల్లు ఉన్న అర్హులకు త్వరలోనే ప్రభుత్వం పట్టాలు ఇస్తుందని హామీ ఇచ్చారు. మున్సిపల్ నిధులను సక్రమంగా వాడుకోవాలని, కేంద్ర,రాష్ట్ర నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు శంకర్, స్వర్ణలత, శేఖర్, వెనంక శ్రీను, నాయకులు రామిడి కుమార్, లక్ష్మీకాంత్, మణి కుమార్ పాల్గొన్నారు.

## ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి**




**ఆసిఫాబాద్ , మే 7 (ప్రజా జ్యోతి** జనగణన--2027 కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న ఇండ్ల గణన ప్రక్రియను పకడ్బం దీగా చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళ్లికేరి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ముఖ్య ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించే ఇండ్ల గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అన్ని స్థాయిలలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ పూర్తిచేయాలని, ఈ నెల 10వ తేదీలోగా వారికి మెటీరియల్ కిట్లు, గుర్తింపు కార్డులు అందజేయాలని తెలిపారు. స్వీయ గణనపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిక్షణకు హాజరైన బ్యాచ్‌ల వివరాలను సిఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇండ్ల గణన కార్యక్రమం నిర్వహణకు ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.జిల్లాలో 994 మంది ఎన్యుమరేటర్లు, 174 మంది సూపర్వైజర్లను నియమించా మని, 1,689 ఇండ్ల జాబితా బ్లాక్‌లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విధులు నిర్వహించే సిబ్బందికి అన్ని స్థాయిలలో శిక్షణ పూర్తిచేశామని, స్వీయ గణనను ప్రోత్సహించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఆర్టీసీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలకు కూడా స్వీయ గణనపై అవగాహన కల్పించి లక్ష్య సాధనకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్‌కు ఘన సన్మానం



**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి):** టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన బొడ్డు శ్రావణ్ కుమార్‌కు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో నాయకులు,సభ్యులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, మాజీ కార్యదర్శి భూముల రామ్మోహన్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో అన్నదానం



**రామకృష్ణాపూర్, మే 7(ప్రజా జ్యోతి):**రామకృష్ణాపూర్ పట్టణంలోని విజయ గణపతి దేవాలయం ప్రాంగణంలో హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ సంధ్యారాణి రాజా రమేష్ దంపతులు హాజరై భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా హనుమాన్ మాలధారణ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించగా, వందలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదానం మహాదానం అని, సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని డాక్టర్ సంధ్యారాణి రాజా రమేష్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ బబ్బుర స్వర్ణలత, బీఆర్ఎస్ నాయకులు, యువకులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

## తుమ్మిడిహెట్టి పర్యటనకు మంత్రుల రాక

**క్షేత్రస్థాయిలో పరిశీలన**




**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి ( వాంకిడి ) మే 07 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉదయం 7:30 గంటలకు తుమ్మిడిహెట్టి ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన ప్రాణహిత ప్రాజెక్టులో కీలకమైన తుమ్మిడిహెట్టి వద్ద బరాజ్ నిర్మాణం, నీటి లభ్యత, ముంపు, సాగునీటి పారుదల వంటి అంశాలపై మంత్రులు లోతుగా సమీక్షించనున్నారు పర్యటనలో భాగంగా మంత్రులు సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం బరాజ్ నిర్మాణానికి సంబంధించి ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత గణాంకాలు రైతులకు అందాల్సిన ప్రయోజనాలపై అక్కడికక్కడే చర్చించి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు

## నాలుగో డివిజన్‌లో తీవ్ర మంచినీటి సమస్య

**సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి**

**కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ విజ్ఞప్తి**




**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్‌లో తీవ్ర మంచినీటి సమస్య నెలకొన్నదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని 4 వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి వాటర్ సరఫరా నిలిచిపోవడంతో పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా కూడా సక్రమంగా జరగకపోవడంతో ప్రజలకు తాగునీటి కోసం ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ సమస్యపై సింగరేణి అధికారులను, మిషన్ భగీరథ ఏఈని సంప్రదించి నప్పటికీ సరైన స్పందన లభించలేదన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా వెంటనే మంచినీటి ట్యాంకర్‌ను పంపించి తాత్కాలిక ఉపశమనం కల్పించారని తెలిపారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాలుగో డివిజన్‌లో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా సంబంధిత అధికారులు, సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్ గడియారం అక్షయకు టీఎన్జీవో జిల్లా కమిటీ ఘన సన్మానం



**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి):**టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి కుమార్తె డాక్టర్ గడియారం అక్షయ ఎంబిబిఎస్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భం గా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ, తన కుమార్తె ఎంబిబిఎస్‌లో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో ఆనందం గా ఉందన్నారు. భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించాలని, డాక్టర్‌గా పేద ప్రజలకు ఉచిత సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని తెలిపారు. డాక్టర్ గడియారం అక్షయకు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, మాజీ కార్యదర్శి భూముల రామ్మోహన్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాంకుమార్, తిరుపతి, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకల నిర్వహణ



**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి):**తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ (టీపీఏ) పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మంచిర్యాల జిల్లా నస్పూర్ కలెక్టరేట్ రోడ్డులోని ప్రకృతి మిత్ర కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోత్కూరి రాంచందర్ సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు, అడ్వొకేట్ అండ్ కౌన్సిలింగ్ సైకాలజిస్టు రంగు వేణు కుమార్ కేక్ కట్ చేసి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మే 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వెన్షన్ అలాగే అవార్డుల ప్రధానోత్సవంలో మంచిర్యాల జిల్లా నుంచి పలువురు సైకాలజిస్టులు పాల్గొననున్నట్లు తెలిపారు. అనంతరం జరిగిన సమావేశం లో టీపీఏ ఈవెంట్ క్యాలెండర్ లోని కార్యక్రమాలను ఈ ఏడాది సమర్థవంతంగా నిర్వహించే అంశాలపై చర్చించారు. అలాగే మంచిర్యాల జిల్లా ఆధ్వర్యం లో రాష్ట్ర స్థాయి సైకాలజీ కన్వెన్షన్ నిర్వహించేందుకు తీర్మానించారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం లేదా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ప్రత్యేక కార్యక్రమా నికి మంచిర్యాలకు అవకాశం కల్పించాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రంగు వేణు కుమార్ మాట్లాడుతూ, "సుఖదేవ్ సహ వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును ప్రస్తావించారు. నేటి సమాజంలో ముఖ్యంగా విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతు న్న పరిస్థితులను సుప్రీంకోర్టు గుర్తించి, వాటి నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 15 కీలక మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ఆ మార్గదర్శకాల ద్వారా సైకాలజిస్టుల పాత్ర ఎంత ముఖ్యమో స్పష్టమైందని, సమాజ పరమైన బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిం చేందుకు ప్రతి సైకాలజిస్టు ముందుండాలని పిలుపునిచ్చారు. మంచి ర్యాల జిల్లా టీపీఏ సమాజంలో పెరుగుతున్న మానసిక సమస్యలను తగ్గించే దిశగా ప్రభుత్వానికి సహకరిస్తూ, విద్యాసంస్థలకు అవసరమైన మానసిక ఆరోగ్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు రాబోయే విద్యా సంవత్సరం నుంచి విద్యాసంస్థల్లో సైకాలజిస్టులు, కౌన్సిలర్ల నియామక ప్రక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో, ఆ కార్యక్రమా ల అమలులో టీపీఏ తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ సుమన చైతన్య, అడ్వైజర్ గుండేటి యోగేశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు, తాళ్లపల్లి కవిత తదితరులు పాల్గొన్నారు.

---

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూల నిర్వహణ



**మంచిర్యాల, 7, మే (ప్రజా జ్యోతి):**మంచిర్యాల జిల్లా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని షెడ్యూల్ కులాలకు చెందిన నిరుపేద నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం గురువారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఇంటర్వ్యూలను నిర్వహించారు. వివిధ రకాల స్వయం ఉపాధి వ్యాపారాల ఏర్పాటు కోసం టూ వీలర్, త్రీ వీలర్, మిల్క్ అనిమల్స్ (గేదెలు) తదితర యూనిట్లకు రుణ మంజూరు లక్ష్యంగా మొత్తం 390 మంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోగా, వారిలో 153 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యా రు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్, వివిధ బ్యాంకుల అధికారులు, మెప్మా టీఎంసీలు, పీఓలు పాల్గొన్నారు.

---

# ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ఆదేశం



**ఆసిఫాబాద్ మే 7 ప్రజా జ్యోతి** జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 7 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఒకేషనల్ కోర్సుతో కలిపి 1,770 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం 697 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, సరిపడా ఫర్నిచర్, మూత్రశాలలు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాలను పూర్తి భద్రత మధ్య తరలించాలని, పరీక్షల పర్యవేక్షణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని యువరాజ్ మర్మాట్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మాధ్యమిక విద్యాధికారి రామ్ దాస్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---


# ధాన్యం కొనుగోలు కేంద్రంలో జేసీ తనిఖీ

### రవాణా సమస్యలపై రైతులతో చర్చ



**జైపూర్ మే 7 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి డీసీఎంఎస్సీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ రాములు నాయక్ గురువారం పరిశీలించారు. కేంద్రంలో కొనసాగుతున్న కొనుగోలు విధానం ధాన్యం నిల్వలు రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం పారదర్శకంగా వడ్ల కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలు సరిపడా అందుబాటులో లేక ఆలస్యం జరుగుతోందని రైతులు, కేంద్ర నిర్వాహకుడు అంబాల రవీందర్ రెడ్డి జేసీకి వివరించారు. దీనిపై స్పందించిన రాములు నాయక్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వనజా రెడ్డి,ఆర్ఐ తిరుపతి,సింగిల్ విండో డైరెక్టర్ రాజం, కేంద్ర నిర్వాహకుడు అంబాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అతిగా టీవీ చూడవద్దని మందలించారని మనస్తాపంతో విద్యార్థిని ఆత్మహత్య.



**జన్నారం,మే7(ప్రజాజ్యోతి)** అతిగా టీవీ చూడవద్దని, మంచిగా చదువుకోమని తల్లిదండ్రులు మందలించారని మనస్తాపం చెందిన డిగ్రీ విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని రోటిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం రోటిగూడ గ్రామానికి చెందిన మోత్కూరి లక్ష్మీనారాయణ గౌడ్ కుమార్తె మోత్కూరి అక్షయ (19) లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతోంది.ప్రస్తుతం వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. అక్షయ ఇంట్లో తరచూ టీవీ చూస్తూ ఉండడంతో, ఫస్ట్ సెమిస్టర్‌లో మార్కులు తక్కువ రావడంతో తల్లిదండ్రులు చదువుకోమని సూచించారు.ఈ క్రమంలో మే 3వ తేదీ ఉదయం 9:30 గంటలకు పనికి వెళ్లే ముందు తల్లిదండ్రులు "పరీక్షలు జరుగుతున్నాయి, టీవీ చూడకుండా పుస్తకం పట్టి చదువుకో,నేను, అమ్మ కూలి పనులు చేసి కష్టపడుతున్నాం" అని మందలించి టీవీ ఆఫ్ చేసి వెళ్లారు.వారు వెళ్లిన కాసేపటికి అక్షయ మనస్తాపంతో ఇంట్లోకి వెళ్లి తలుపు వేసుకొని గదిలో పంటకు కొట్టే గడ్డి మందు తాగింది.బయటకు వచ్చి వాంతులు చేసుకుంటుండగా చూసిన నాయనమ్మ లక్ష్మి, పక్కనే ఉన్న బాబాయి మోత్కూరి శ్రీనివాస్‌కు తెలిపింది. వెంటనే తండ్రి లక్ష్మీనారాయణకు ఫోన్ చేశారు.తండ్రి, బాబాయి ఇద్దరూ అక్షయను జన్నారంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుండి కరీంనగర్‌లోని సన్‌రైజ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 3:55 గంటలకు అక్షయ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతురాలి తండ్రి లక్ష్మీనారాయణ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జన్నారం ఎస్సై గుర్రం ఉదయ్ కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# బ్రిటిష్ గుండెల్లో అగ్గిపిడుగు అల్లూరి

**..ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలు**



**మందమర్రి టౌన్ మే 7 ప్రజా జ్యోతి:**అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మందమర్రి పట్టణంలోని మాజీ ఆర్మీ జవాన్ ప్రస్తుత ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పీవ్ హాల్, రాణి పివ్ హాల్ దంపతులు గురువారం తన నివాసంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అల్లూరి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ గుండెల్లో అగ్గిపిడుగుల మారిన అల్లూరి సీతారామరాజు జూలై 4, 1897 లో విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో జన్మించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావాలనే బలమైన సంకల్పంతో, గిరిజనులపై బ్రిటిష్ వారి అటవీ చట్టాల (పోడు సాగు నిషేధం) వల్ల జరిగిన అన్యాయాన్ని ఎదిరించారు. గిరిజనులు కూడగట్టి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం మార్గమని గెరిల్లా పోరాటం సాగించాడు. పోరాటం చింతపల్లి, రంపచోడవరం, అడ్డతీగల వంటి ప్రాంతాలలోని పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. బ్రిటిష్ వారు అల్లూరిని పట్టుకోవడానికి భారీగా నగదు కూడా ఆశపెట్టారు. బ్రిటిష్ వారు బలగాలను మోహరించి, చివరికి 1924 మే 7న ఆయనను బంధించి కాల్చి చంపిన బ్రిటిష్ అధికారులు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్మెంట్ కార్మికుడు పెందోట వెంకట నరసయ్య పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన వెంకటస్వామి ఇల్లు..

## రూ.10 లక్షల ఆస్తి నష్టం.



**మందమర్రి, మే 07(ప్రజాజ్యోతి ):** చిర్రకుంట గ్రామంలో ఆదివారం విషాదకర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సంద్ర వెంకటస్వామి గారి నివాసంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదం సంభవించిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మంటలు వేగంగా వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న ఫైర్ ఇంజన్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక ప్రజల సహకారంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.అప్రమత్తంగా వ్యవహరించిన కారణంగా మంటలు పక్క ఇళ్లకు వ్యాపించకుండా అరికట్టగలిగారు. అయితే ఈ ఘటనలో ఇంట్లోని గృహోపకరణాలు, ధాన్యం, ఇతర విలువైన వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో సుమారు రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్లు అంచనా వేస్తున్నారు.అగ్ని ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ శ్రీలత, తిరుపతి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, కాంగ్రెస్ నాయకులు పెద్దల రాజయ్య, సిద్ధం జనార్దన్, రామ టెంకి తిరుపతి, ఓదెల సంపత్ రావు తదితరులు ఘటన స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రెవెన్యూ, పోలీసు, ఎంపీడీవో అధికారులకు సమాచారం అందించి పంచనామా నిర్వహించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా అన్ని విధాల సహాయం అందించేలా స్థానిక ఎమ్మెల్యే, మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారి దృష్టికి విషయం తీసుకెళ్తామని తెలిపారు.అదేవిధంగా బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడంతో పాటు ప్రభుత్వ నష్టపరిహారం అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఇక తక్షణ సహాయంగా 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు మరియు రూ.5 వేల నగదును ఎంపీడీవో రాజేశ్వర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

## ఖిరిడిలో జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు

**18న మహోత్సవం.. కరపత్రాల విడుదల**

**అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలి: సెండే వాసు**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి** కుమురం భీం జిల్లా వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం ఈ నెల 18న ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సెండే వాసు, గ్రామ అధ్యక్షుడు సెండే హనుమంతు, గ్రామ పటేల్ లోబడే సంతోష్, ఉపసర్పంచ్ కొట్రంగే సాగర్ చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సెండే వాసు మాట్లాడుతూ.. భారతదేశంలో మొట్టమొదటి 'మహాత్మ' బిరుదు పొందిన జ్యోతిబాపూలే విగ్రహ విష్కరణ కార్యక్రమం 18న సాయంత్రం 5 గంటలకు జరుగుతుందన్నారు. అనంతరం 6 నుంచి 7 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ముఖ్య అతిథులు, నాయకుల ప్రసంగాలు, 9 గంటల నుంచి సప్తకన్జేరి సత్యపాల్ మహారాజ్ కీర్తన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మాలి కులస్తులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు మొహార్లే ఓమాజీ, సెండే కమలాకర్, సెండే ఓమాజీ, వాసాకే బాబాజీ, గురునులే మారుతి, సెండే బుద్ధజీ, మునేశ్వర్, రాంచందర్, సాయి, రాజు, రమేష్, తిరుపతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 14 నెలలుగా జీతాల్లేవ్.. ఎలా బతకాలి?

**కలెక్టరేట్ ముందు హాస్టల్ వర్కర్ల ధర్నా**

**వేతన బకాయిలు వెంటనే ఇవ్వండి: ఐఎఫ్‌టీయూ**




**ఆసిఫాబాద్ మే 7 ప్రజా జ్యోతి** జిల్లాలోని ఎస్సీ పోస్ట్‌మెట్రిక్, బీసీ ప్రీ మెట్రిక్ హాస్టళ్ల ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులకు 14 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో రోడ్డెక్కారు. బుధవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డి. బ్రహ్మానందం మాట్లాడుతూ.. జీతాలు లేక కార్మికుల కుటుంబాలు పస్తులుంటున్నాయని, అప్పులపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ భారతికి వినతిపత్రం అందజేశారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యశ్రీ, రేవతి, కవిత, మాలిక్, సతీష్, పల్లవి, కృష్ణవేణి పాల్గొన్నారు.